
ఆదివారం 22, జూన్ 2025

https://www.telugudesam.org




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## చట్టం.. సమాజంపట్ల జగన్‌కు అంత లెక్కలేనితనమెందుకు?

- వేల కోట్ల దోపిడీ దుడ్డుతో దేన్నైనా మేనేజ్ చేయగలనన్న ధీమాయే అందుకు కారణమా?

3



# యోగా డే.. సూపర్ హిట్!

## ప్రజా సహకారంతూనే విజయవంతమైంది..



- విశాఖలో నిర్వహించే అవకాశమిచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు
- నాడు దీపావళి వద్దంటే మానేశారు... నేడు యోగాకి రమ్మంటే పోటెత్తారు
- రోజూ గంటపాటు యోగా చేస్తే.. అనారోగ్య ఖర్చులుండవు
- సూర్య నమస్కారంతో గిన్నీస్ సాధించిన గిరిజన విద్యార్థులకు అభినందనలు
- ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆసుపత్రికి వెళ్లే పరిస్థితే రాదు
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ సమానంగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నా
- విశాఖపట్నంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సక్సెస్‌కు కృషి చేసిన మంత్రులు, అధికారులకు సీఎం ప్రశంసలు

2



## ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుకగా ఇచ్చాం

- యోగాంధ్ర సక్సెస్ ఆంధ్రులందరి విజయం
- రాష్ట్రానికి కొత్త దిశను చూపించిన యోగాంధ్ర
- ప్రధాని ప్రశంసలు బాధ్యతను మరింత పెంచాయి
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన

3



## శభాష్.. లోకేష్

### ప్రధాని మోదీ ప్రశంసలు..

- ❑ యువనేత విజన్, నిబద్ధతకు గుర్తింపు
- ❑ గిన్నిస్ రికార్డు యోగా డే తో విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి
- ❑ పెట్టుబడుల ఆకర్షణకు మంత్రి లోకేష్ వ్యూహాత్మక అడుగులు

4

**రెండు గిన్నిస్ రికార్డులు సాధించిన యోగాంధ్ర**

3



**యోగా మన జీవన విధానం కావాలి**
- మంత్రి లోకేష్

3



**ప్రపంచం మొత్తం విశాఖవైపు చూసింది**

- యోగా డేతో అరుదైన రికార్డు
- మంత్రి అనగాని సత్యప్రసాద్

**సీఎం చంద్రబాబు ప్రణాళిక, మంత్రి లోకేష్ పర్యవేక్షణ..**

అందరి కృషితో అరుదైన రికార్డు: మంత్రి డోలా

చైతన్యరథం

# యోగా డే.. సూపర్ హిట్!

- ప్రజా సహకారంతూనే విజయవంతమైంది..
- విశాఖలో నిర్వహించే అవకాశమిచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు
- నాడు దీపావళి వద్దంటే మానేశారు... నేడు యోగాకి రమ్మంటే పోటెత్తారు
- రోజూ గంటపాటు యోగా చేస్తే.. అనారోగ్య ఖర్చులుండవు
- సూర్య నమస్కారంతో గిన్నీస్ సాధించిన గిరిజన విద్యార్థులకు అభినందనలు
- ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆసుపత్రికి వెళ్లే పరిస్థితే రాదు
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ సమానంగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నా
- విశాఖపట్నంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సక్సెస్‌కు కృషి చేసిన మంత్రులు, అధికారులకు సీఎం ప్రశంసలు

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖపట్నంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సూపర్ హిట్టయ్యిందని, అది ప్రజా సహకారంతోనే సాధ్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఉదయం 6 గంటలకు యోగా చేసే ప్రదేశానికి రావాలని ఔత్సాహికులకు పిలుపునిస్తే.. తెల్లవారుజాము 2 గంటలనుంచే వేదిక వద్దకు చేరుకున్నారన్నారు. కార్యక్రమ నిర్వహణకు ప్రకృతి సహకరించడంతోపాటు, వరుణదేవుడూ కరుణించాడన్నారు. యోగా చేయాలనుకున్న చోటుకు 3,03,654 మంది క్యూఆర్ కోడ్‌తో వచ్చారని వెల్లడించారు. ఒకేవేదిక వద్ద 3 లక్షలమందికి పైగా యోగా చేయటం, 22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాలపాటు చేసిన సూర్య నమస్కారాలతో రెండు గిన్నీస్ రికార్డులు సొంతం చేసుకుని చరిత్ర సృష్టించామని వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం అనంతరం విశాఖపట్నం కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'యోగా డే‌లో పాల్గొనేందుకు 2.45 కోట్లమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 20 లక్షల మందికి ధృవపత్రాలు ఇవ్వాలనుకున్నాం. కానీ 1.8 లక్షల దాకా సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. యోగాపట్ల ప్రజల్లో అవగాహన లేకపోయినా, లాభం లేదని భావించినా కార్యక్రమానికి రారు. యోగాతో ఉపయోగం ఉందని భావించటంవల్లే తెల్లవారుఝామున 2 గంటలనుంచి రావడం ప్రారంభించారు. పదేళ్లుగా ప్రధాని మోదీ చేసిన కృషి ఫలించింది. 170 దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారు. ఇవాళ ఒక్కరోజే ప్రపంచవ్యాప్తంగా 12 లక్షలచోట్ల 10 కోట్లమంది ప్రజలు యోగాలో భాగస్వామ్యమయ్యారు. యోగా కొందరిది కాదు.. అందరిదీ. యోగా ప్రతీ ఒక్కరికీ అవసరమే అనే భావనను ప్రధాని మోదీ తీసుకొచ్చారు' అని సీఎం చంద్రబాబు కొనియాడారు.



నాడు దీపావళి వద్దంటే మానేశారు...
నేడు యోగాడేకి రమ్మంటే తరలివచ్చారు

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి మంత్రులంతా బాగా పనిచేశారని సీఎం ప్రశంసించారు. "అధికార యంత్రాంగం, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో చిన్న పాటి ఇబ్బంది కూడా రాకుండా ఏర్పాట్లు చేశారు. టెక్నాలజీ ఉపయోగించి, కంట్రోల్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షించారు. ప్రజాప్రతినిధులు సంఘీభావంగా పని చేశారు. విశాఖపట్నం అంటే నాకు అమితమైన అభిమానం. విశాఖ కలెక్టరేట్‌తో నాకు ప్రత్యేక అనుబంధముంది. హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ఇక్కడే ఉన్నాను. తుఫాన్‌దాటికి చెట్లన్నీ పడిపోయి అప్పుడు నగరం కళావిహీనంగా మారింది. ఆ సమయంలో 11 రోజులపాటు ఇక్కడే ఉండి సాధారణ స్థితికి తీసుకొచ్చాను. ఇలాంటి సమయాల్లో ప్రజలు బాధలో ఉండి ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉంటారని, చంద్రబాబు ఆదుకుంటారనే నమ్మకంతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారని.. తాను రెండుసార్లు సీఎంగా పనిచేసినా ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని గతంలో ప్రధాని మోదీ నాతో అన్న మాటలు జీవితంలో మర్చిపోలేను. దీపావళి రోజున టపాసులు కాల్చ వద్దని పిలుపునిస్తే ఒక్క టపాసు కూడా విశాఖలో పేలలేదు. యోగాలో పాల్గొనాలని నిన్న పిలుపునిస్తే అర్ధరాత్రి 2గంటల నుంచే వచ్చేశారు. నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దీపావళి చేయొద్దంటే మానేశారు. ఇవాళ యోగాడేకి రావాలని విజ్ఞప్తి చేస్తే తరలి వచ్చారు' అని సీఎం చంద్రబాబు ఆనందోద్వేగాలతో మాట్లాడారు.

## గిరిజన విద్యార్థులను అభినందిస్తున్నా..

22,122 మంది 108 నిమిషాలపాటు సామూహికంగా సూర్యనమస్కారం చేసి గిన్నీస్ రికార్డ్ సాధించిన గిరిజన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. "రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు చేపట్టాం. 100 పర్యాటక ప్రాంతాల్లో యోగా చేయాలనుకుంటే 101చోట్ల నిర్వహించాం. సూరత్‌లో 1.47 లక్షలమందితో యోగా చేసి గిన్నీస్ రికార్డ్ సాధిస్తే... నేడు 3 లక్షలమంది పైచిలుకు మందితో యోగా డే నిర్వహించాం. రాష్ట్రంలో 1.3 లక్షల ప్రాంతాల్లో యోగా సాధన చేశారు. మొత్తంగా 2.17 కోట్లమంది పాల్గొన్నారు. 1.44 లక్షలమంది యోగా శిక్షకులు తయారయ్యారు. కేంద్రం కూడా ప్రమోట్ చేసేందుకు 5 లక్షల టీ షర్టులు, మ్యాట్లు 5 లక్షలు రాష్ట్రానికి పంపించింది. మంచి కార్యక్రమాన్ని 30 రోజుల పాటు పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినందుకు మీడియా ప్రతినిధులను అభినందిస్తున్నాను. యోగాడే స్ఫూర్తిగా విశాఖపట్నం డిక్లరేషన్ తీసుకొస్తాం. యోగా ఒక గేమ్‌ఛేంజర్ అవుతుంది. రాష్ట్ర బడ్జెట్‌నుంచి ఈ ఏడాది ఆరోగ్య శాఖకు రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.5 వేలకోట్లకుపైగా ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవకు ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆసుపత్రికి వెళ్లే అవసరం లేదు

'ప్రస్తుతం రసాయనాలుండే ఆహారాన్ని తీసుకుంటున్నామని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టిన పంజాబ్ రాష్ట్రం వ్యవసాయంలో ఎక్కువ పురుగు మందులు వాడటంతో క్యాన్సర్ రోగులు పెరిగి ప్రతిరోజూ ఢిల్లీకి వైద్యం కోసం ప్రత్యేక రైలులో వస్తున్నారన్నారు. కాలు విరిగినా, గుండె ఆపరేషన్ చేయించినా శరీరం డ్యామేజ్ అవుతుంది. అందుకే రోజులో ఒక గంటపాటు మీ కోసం యోగా చేయండి. మీ కుటుంబానికి, రాష్ట్రానికి కూడా భారం కాకుండా ఉంటారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఇంట్లోవారికి అది భారమవుతుంది. సమాజంలో అంతా ఆరోగ్యంగా ఉంటే ప్రభుత్వం కూడా ప్రజారోగ్యంపై ఎక్కువ వ్యయం చేయాల్సిన అవసరం ఉండదు. యోగాను ప్రోత్సహించేలా కార్యాచరణ చేపడతాం. వైద్యారోగ్యం, వ్యవసాయ రంగాల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పని చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి సంబంధించి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారుచేస్తున్నాం. యోగా, నేచురోపతి గేమ్‌ఛేంజర్ అవుతుంది. గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, నేచురల్ ఫార్మింగ్ ద్వారా ప్రకృతిని కాపాడవచ్చు. యోగాపై నేను, డిప్యూటీ పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకుని కార్యక్రమాన్ని పర్యవేక్షించాం. కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రధాని కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. యోగా జీవితంలో ఉపయోపడుతుందని ప్రజలు నమ్ముతున్నారు. ఆయిల్ వాడకం, ఉప్పు తినడం తగ్గించాలి. ఆర్గానిక్ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు.' అని ముఖ్యమంత్రి వివరించారు.

## పనిగట్టుకుని టెక్నాలజీ ప్రమోట్ చేస్తున్నా..

భారతదేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, సంస్కరణలు రాకుండా ఉంటే కొత్త ఆలోచనలు వచ్చేవి కావని ముఖ్యమంత్రి అన్నారు. 1995లో సాంకేతిక విప్లవం వచ్చిందన్నారు. ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని భారతీయులు ఎదిగారని అన్నారు. 'రాజకీయ నేతగా అప్పుడు, ఇప్పుడూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్నాను. టెక్నాలజీని అర్థం చేసుకోవడంలో ప్రధాని మోదీని మించినవారు లేరు. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ అంటే చాలామందికి అర్థం కావడం లేదు. ప్రపంచ దేశాల్లో ఉన్న భారత సంతతి వారే తలసరి ఆదాయంలో ఆయా దేశాల వారికంటే ముందున్నారు. మంచి విజ్ఞానం, ఆలోచనలు ఉన్న అధికారులు సాంకేతికతను కూడా అందిపుచ్చుకుంటే మంచి ఫలితాలు సాధించొచ్చ'ని ముఖ్యమంత్రి అన్నారు.

## అన్ని ప్రాంతాలకూ సమానంగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నా

'విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రజలందరి సెంటిమెంట్ అని, దానిని కూటమి ప్రభుత్వం కాపాడిందని సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖ రైల్వే జోన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పోలవరం పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సమానంగా ఉండేలా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నామని స్పష్టం చేశారు. "విశాఖకు పెద్దఎత్తున పరిశ్రమలు రానున్నాయి. గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ సంస్థలు కూడా వస్తున్నాయి. రాయలసీమలో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేవారికి అదనంగా ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని ప్రకటించాం. విశాఖపట్నానికి చాలా భవిష్యత్ ఉంది. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలతో కలిపి ఎకనమిక్ కారిడార్‌గా ఏర్పాటు చేస్తాం. విశాఖ నగరం మరో ముంబైలాగా తయారవుతుంది. తిరుపతి కేంద్రంగా రాయలసీమను, అమరావతి కేంద్రంగా అక్కడి జిల్లాలను అభివృద్ధి చేస్తాం. ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు పెట్టాం. 7 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించాం. ఇక ప్రతి 15 రోజులకు ఒకసారి కేబినెట్, ఎస్ఐపీబీ సమావేశాలుంటాయి. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. దీని ద్వారా 5 లక్షలమందికి ఉద్యోగాలకు అవకాశం ఉంది. యువతకు ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



# ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుకగా ఇచ్చాం

- యోగాంధ్ర సక్సెస్ ఆంధ్రులందరి విజయం
- రాష్ట్రానికి కొత్త దిశను చూపించిన యోగాంధ్ర
- ప్రధాని ప్రశంసలు బాధ్యతను మరింత పెంచాయి
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన



విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖలో రికార్డు స్థాయిలో యోగాంధ్ర నిర్వహణపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రుల కోరికలను ప్రధాని నెరవేరుస్తున్నారని.. ఆయనకు గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలనే లక్ష్యంతో లక్షల మందితో యోగాంధ్ర నిర్వహించినట్లు తెలిపారు. ఆశించిన దానికంటే ఎక్కువ మంది యోగాంధ్రకు వచ్చారు. ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లే యోగాంధ్ర విజయవంతం అయ్యింది. యోగాంధ్ర విజయవంతంగా నిర్వహించడటంతో, మాపై మోపిన గురుతర బాధ్యత విజయవంతంగా నెరవేర్చాం. ఈ కార్యక్రమం ద్వారా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పాం. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధాని పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే.. ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ప్రధాని మోదీ అభినందించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ప్రధాని వ్యాఖ్యలు నాపై మరింత బాధ్యతలను పెంచాయి. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రులందరి విజయం అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు లక్ష్యం

పరిపాలన సౌలభ్యం కోసం రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం. దక్షిణ భారత్‌లో ఉత్కృష్ట తమైన ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతాం. విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామం.

ఐటీని ప్రోత్సహించాలంటే మెరుగైన సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉంది. 99 పైసలకే ఎకరా భూమి ఇవ్వడం వల్ల టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖ వచ్చాయని మంత్రి లోకేష్ వివరించారు. తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడటమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ విధంగా యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక కొత్త దిశను చూపించిందన్నారు. ప్రజల చైతన్యం, ప్రభుత్వ చర్యలు, ప్రైవేట్ రంగం సహకారం కలిసినప్పుడు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మంత్రి లోకేష్ అన్నారు.

# రెండు గిన్నిస్ రికార్డులు సాధించిన యోగాంధ్ర




విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర-2025 రికార్డు సృష్టించింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా శనివారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించింది. 3.01 లక్షల మంది ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నిర్వహించిన యోగా రికార్డును (1.47 లక్షల మంది) ఇది అధిగమించింది. విశాఖ నగరంలోని రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు లక్షల మంది ఒకే మార్గంలో యోగాసనాలు వేసి రికార్డు సృష్టించారు. యోగాంధ్రలో భాగంగా విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో శుక్రవారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో 25 వేల మంది అల్లూరి జిల్లా గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసి మరో గిన్నిస్ రికార్డు సాధించారు. ఈ రెండు కార్యక్రమాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అధికారికంగా నమోదయ్యాయి.

# యోగా మన జీవన విధానం కావాలి

**- మంత్రి నారా లోకేష్**




అమరావతి (చైతన్యరథం): యోగా మన జీవన విధానం కావాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. యోగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. శారీరక శక్తిని, మనస్సుకు ప్రశాంతతను చేకూరుస్తుంది. ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప వరం యోగా. కేవలం ఆసనాలే కాదు.. యోగా అంటే మన జీవన విధానం. జీవితంలో క్రమశిక్షణను అలవరుస్తుంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్రను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. విశాఖలో 5 లక్షల మందితో, రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా ప్రాంతాల్లో 2కోట్ల మందితో రికార్డు స్థాయిలో యోగాసనాలు నిర్వహించాం. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర లక్ష్యం. యోగా ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ మంత్రి లోకేష్ ప్రపంచ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చట్టం.. సమాజంపట్ల జగన్‌కు

# అంత లెక్కలేనితనమెందుకు?

- వేల కోట్ల దోపిడీ దుడ్డుతో దేన్నైనా మేనేజ్ చేయగలనన్న ధీమాయే అందుకు కారణమా?
- కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజల్ని వెర్రివాళ్లను చేసి ఎల్లకాలం ఓట్లు వేయించుకోగలనని జగన్ భ్రమపడుతున్నాడా?
- అబద్ధాలు, కోడికత్తి, వివేకా హత్యలాంటి కుట్రలతో జనాల్ని బోల్తా కొట్టించగలమనే ధీమానా?
- మాఫియాలు, సైకోల హింసతో జనాన్ని భయపెట్టి గద్దెనెక్కగలనని నమ్ముతున్నాడా?
- మాయమాటలతో పేదల్ని ఎల్లకాలం బురిడీ కొట్టించగలననుకుంటున్నాడా?
- ప్రభుత్వపు మంచి పనులకు మసిపూసి పేటియం బ్యాచ్‌తో వాస్తవాల్ని ఇంకా తారుమారు చేయగలననే ధీమాలో ఉన్నాడా?
- వీటికితోడు రాజారెడ్డి డిఎన్ఏ మోతాదు పెరిగి మనసు పాషాణమయ్యిందా? పైశాచిక ప్రవృత్తి పెనుభూతమయ్యిందా?
- అందుకే ఓటముల నుండి సరైన గుణపాఠాలు నేర్చుకోవడంలేదా?
- అందుకే చట్టంపట్ల, సమాజంపట్ల, చట్టసభల పట్ల, కుటుంబ విలువలపట్ల లెక్కలేనితనం పెచ్చుమీరి ప్రవర్తిస్తున్నారా?
- ఇలాంటి విపరీత పోకడల్ని అంతిమంగా ప్రజాస్వామ్యం భూస్థాపితం చేస్తుందనేది చారిత్రక సత్యం.
- హిట్లర్, పోల్ పాట్, ఎస్కోబార్‌లను ప్రజాస్వామ్యం భూస్థాపితం చేయలేదా?
- దోపిడీ దుడ్డుతో ఏమైనా చేయగలననుకున్న గాలి జనార్ధనరెడ్డి కోర్టు శిక్షలకు గరికాలేదా?
- 'అతి సర్వత్రా వర్జయేత్' అన్న వేదవాక్కు నిజమై నిలిచింది నిజమేకదా?
- మాయల పకీర్ దుర్మార్గాలకు అంతం రామచిలుకలో ఉన్నట్లుగా.. జగన్ బాబా 40 దొంగల పైశాచికాలకు అంతం వారు కప్పుకున్న మానవ కవచంలో ఉంది.
- ఈ కలియుగ రాక్షసుల నుంచి తెలుగు ప్రజల్ని అగ్రస్థానానికి నిర్విఘ్నంగా నడపాలంటే వారు కప్పుకున్న మానవ కవచాన్ని బద్దలుకొట్టాలి
- ఇది జరగాలంటే కూటమి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ మంచి పనుల్ని బ్రాండ్ చేయాలి.
- ప్రభుత్వ విజయాల్ని కార్యకర్తలు నోరు విప్పి ప్రజలకు నిత్యమూ చెబుతుండాలి.
- ప్రజాప్రతినిధులు ఇందుకు మార్గదర్శకులు కావాలి.
- దీనికితోడు సోషల్ మీడియా, ఇతర మీడియాల్ని ఉపయోగించుకోవాలి.
- ఇది ఇంటిగ్రేటెడ్‌గా జరగాలి.
- అలాగే జగన్ బాబా 40 దొంగల అబద్ధపు ప్రచారాల్ని సకాలంలో తిప్పికొట్టాలి.
- కుల, మత, ప్రాంతీయ విద్వేష ప్రచారాలపట్ల ప్రజల్ని లోతుగా చైతన్యవంతుల్ని చేయాలి.
- కోడికత్తి, వివేకా హత్యలాంటి కుట్రలన్నింటినీ సకాలంలో గుర్తించి కుట్రదారుల్ని బోనులో నిలబెట్టాలి.
- అన్నింటిలోకి ముఖ్యంగా పేదలు జగన్ బాబా 40 దొంగల మాయమాటలకు లోను కాకుండా చూసుకోవాలి.
- స్వర్ణాంధ్ర సాధించుకొని తెలుగువారు అగ్రస్థానంలో నిలవాలి.



**- గురజాల మాల్యాద్రి,**
**చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

# ప్రధాని మోదీ ప్రశంసలు..

## నారా లోకేష్ విజన్, నిబద్ధతకు నిదర్శనం

- **గిన్నిస్ రికార్డు యోగా డే తో విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు**
- **పెట్టుబడుల ఆకర్షణకు మంత్రి లోకేష్ వ్యూహాత్మక అడుగులు**

విశాఖపట్నం (చైతన్యరథం): శభాష్ నారా లోకేష్.. అంటూ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా అభినందించడం ఆయన విజన్,నిబద్ధతతకు దక్కిన గుర్తింపు. విశాఖ లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్స వ కార్యక్రమం విజయవంతం కావడంలో మంత్రి నారా లోకేష్ కృషిని గుర్తించిన ప్రధాని ప్రశంసలు కురిపించారు. యోగా ను కేవలం ఒక దినోత్సవంగా కాకుండా, అన్నివర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఒక సామాజిక ఉత్సవంగాతీర్చిదిద్దాలనే లోకేష్ ఆలోచన, దాన్ని ఆచరణలో పెట్టేందుకు గత నెలన్నర రోజులుగా ఆయన చేసిన అవిశ్రాంత కృషి అభినందనీయం.. ఇటువంటి బృహత్తర సామాజిక కార్యక్రమాన్ని ఇంత సమర్థవంతంగా నిర్వహించి, దేశ ప్రజలందరికీ ఒక ఆదర్శ నమూనాగా నిలపడం లోకేష్ కార్యదక్షతకు నిదర్శనం.. అని ప్రధాని నరేంద్ర మోదీ లోకేష్‌ను అభినందించారు.

### విశాఖకు పెట్టుబడుల ఆకర్షణలో వ్యూహాత్మకంగా..

నారా లోకేష్ విజన్ కేవలం యోగా దినోత్సవం విజయంతో ఆగిపోదని స్పష్టమ వుతోంది. ఆయన ఇప్పటికే ప్రముఖ ఐటీ దిగ్గజాలను విశాఖకు తీసుకువచ్చి, నగరా న్ని సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయ త్నాల్లో ఉన్నారు. ఇప్పుడు యోగా డేను ఒక అవకాశంగా మలుచుకుని, దాని ద్వారా విశాఖను దేశవిదేశాల దృష్టిలో పడేలా చేశారు. యోగా డే గిన్నిస్ రికార్డు సాధిం చడం ద్వారా వైజాగ్ బ్రాండ్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందనుంది. ఇది కేవ లం ప్రచారం మాత్రమే కాదు, విశాఖకు అనేక పెట్టుబడులను ఆకర్షించే బృహత్తర లక్ష్యంతో లోకేష్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఆయన నిబద్ధత, దార్శ నికత విశాఖ భవిష్యత్తుకు శుభసూచకం.





































COMPARTMENT-C1
MIP













# భూతాన్ని బంధిస్తేనే ఏపీకి భవిష్యత్!

జగన్ అనే రాజకీయ రాక్షస భూతాన్ని బంధిస్తేనే ఏపీ అభివృద్ధి బాటపడుతుంది. జగన్ భూతం రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర రాజకీయాలకు పెనుశాపమే. అధికారం కోసం దేనికైనా సిద్ధపడే ఔరంగజేబును జగన్‌లో చూడొచ్చు. మరోసారి ముఖ్యమంత్రి పదవి కోసం ఏం చేయడానికైనా సిద్ధపడగలనని.. ఇప్పటికే తన చర్యలతో నిరూపిస్తున్నారు జగన్‌రెడ్డి. నిజానికి –2024 ఎన్నికల్లో తగిలిన చావుదెబ్బతో రాజకీయ భూతం భూస్థాపితమైందనే అనుకొన్నారు చాలామంది. కానీ, తనలోని వికృత కోణాన్ని కొత్తగా ప్రదర్శిస్తున్నాడు జగన్‌రెడ్డి. ఎన్నికల్లో దారుణ ఫలితాలు చూసిన తర్వాతా.. ప్రజా నిర్ణయానికి విలువివ్వకుండా కూటమి ప్రభుత్వంపై దాడిని ఉధృతం చేయడం.. అతని సహజ నైజానికి అద్దంపట్టేదే! వంచన రాజకీయాలతో ప్రజా ప్రభుత్వంపై వ్యతిరేకత తేవాలన్న జగన్ లక్ష్యం నెరవేరితే.. రాష్ట్రానికి ప్రమాదం!

ఎన్నికల గోదాలోకి దిగే అవకాశ లేకుండా.. అవినీతి, మనీలాండరింగ్‌వంటి కేసుల్లో శిక్షపడిన నాడే రాష్ట్రానికి జగన్ భూతం నుంచి ప్రమాదం తప్పినట్టు. అప్పటివరకు ఆ భూతం రాష్ట్ర రాజకీయాలను వదిలిపెట్టదన్నది సత్యదూరం కాదు. అధికార దాహంతో వికృత ఆలోచనలు, శవాలు, అబద్ధాలే ఆయుధాలుగా మళ్లీ జనంలోకి వస్తున్నాడు జగన్. అధికారం దక్కలేదన్న అక్కసుతో ఆయనలో అరాచకం, క్రూరత్వం మరింత పెరిగినట్టే కనిపిస్తోంది. జగన్‌వంటి దుర్మార్గపు రాజకీయాలను ఉపేక్షిస్తే.. రాష్ట్రప్రగతి లక్ష్యసిద్ధి కోసం అడుగులేస్తోన్న కూటమి ప్రభుత్వానికి, తదనుగుణంగా రాష్ట్రానికి తీరని నష్టమే!

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో సమీకృతమై వైసీపీని చరమగీతం పాడారు. ఇప్పుడు –జగన్ అరాచక రాజకీయాన్ని ఉపేక్షిస్తే.. 2029నాటికి పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకోవడానికి దేనికైనా సిద్ధపడతాడన్న భయాందోళన రాష్ట్ర హితవు కోరుకొనే వారిని వెంటాడుతోంది. జగన్‌రెడ్డిపైవున్న అవినీతి కేసులలో కదలిక లేకపోవడంపట్లా ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు, జగన్‌రెడ్డిని కట్టడి చేసే విషయమై సీఎం చంద్రబాబు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందంటున్నారు. రాజకీయ కక్ష సాధింపులకు తాము దూరమని సీఎం చంద్రబాబు చెప్పడాన్ని స్వాగతించాల్సిందే. కానీ –తప్పుచేసిన వారిని వదిలిపెట్టడం రాష్ట్రానికి క్షేమకరం కాదు. రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడానికి తప్పు చెయ్యకున్నా.. ఏం చేయవచ్చునో జగన్ చేసి చూపించాడు. ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా కావాలంటే.. తప్పుడు మార్గాలు అనుసరించే రాజకీయులను నియంత్రించక తప్పదంటున్నారు ప్రజలు.

రాష్ట్రం ప్రశాంతంగా ఉండకూడదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదు. ఇదీ, జగన్‌రెడ్డి లక్ష్యసాధన. అందుకే –మీరు నా వెనుక నడవండి. నాయకత్వం వహిస్తానంటూ... రౌడీలు, గుండాలు, బెట్టింగ్ బ్యాచ్‌లను వెనకేసుకుని వస్తున్నారు. కూటమి ప్రభుత్వ మెతక వైఖరి, సమన్వయాన్ని చులకనగా తీసుకొని.. అరాచకం, విధ్వంసం, దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థను వాడుకుని తప్పుడు కేసులతో భయపెట్టారు. అధికారంపోయాక మరోసారి భయపెట్టేందుకు పరామర్శల పేరిట రౌడీలు, బ్లేడ్‌బ్యాచ్‌లు, గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లకు మద్దతుగా నిలుస్తున్నారు. పరామర్శల పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించేందుకు.. ‘చంపేయండి.. పొడిచేయండి. నరికేయండి.. వార్ డిక్లేర్’ అంటూ ప్లకార్డులు ప్రదర్శించడమే అందుకు నిదర్శనం. గంజాయి, బెట్టింగ్, రౌడీయిజం చేసేవారికి విగ్రహాలు పెట్టడమనే కొత్త సంస్కృతికి జగన్ తెరలేపడం వెనుక.. అసలు వ్యూహమదే!

రాష్ట్రంలో పరామర్శల పేరిట మళ్లీ శవరాజకీయాలు ఊపందుకుంటున్నాయి. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంఘటనల్లో ఎంతోమంది కన్నుమూశారు. అప్పుడు జగన్‌రెడ్డి ఏఒక్కరి పరామర్శకూ వెళ్లలేదు. తిరుపతి రుయా ఆస్పత్రిలో ఆక్సిజన్ అందక 21మంది చనిపోయారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి 33మంది మృతిచెందారు. గోదావరిలో కచ్చులూరువద్ద బోటు ప్రమాదంలో 39మంది ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ జగన్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన సంఘటనలు. ఆనాడు ఏ ఒక్క బాధిత కుటుంబాన్ని జగన్ పటాటోపంతో వెళ్లి పరామర్శించింది లేదు. ఇప్పుడు –పదవి పోగానే పరామర్శల పేరిట ప్రజల్లోకి వచ్చి ఇష్టారీతిన మాట్లాడుతూ.. శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నది జగనే. తిరిగి ప్రభుత్వాన్నే తప్పుబట్టడం జగన్ మార్క్ రాజకీయం. జగన్ కుటిలబుద్ధిని ఉపేక్షిస్తే.. మున్ముందు మరింత భయంకరమైన పరిస్థితులు తలెత్తొచ్చు. అధికారం కోసం దేనికైనా సాహసించే ప్రమాదం లేకపోలేదు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా లేకుంటే.. సమాజానికే నష్టం. తెలుగుదేశం, చంద్రబాబు సారథ్యంలో ఏపీ అభివృద్ధి సాధించి.. ప్రజలు సుఖ సంతోషాలతోవుంటే తనకిక పుట్టగతుంలడవన్న భయం జగన్‌ది. మళ్లీ అధికారం దక్కదేమోనన్న దుర్బుద్ధితో వికృత క్రీడకు తెరలేపుతున్నాడు జగన్‌రెడ్డి.

చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం తపన పడుతున్నారు. సర్వశక్తులు ఒడ్డుతున్నారు. జగన్‌కి ధనం, అధికారం కావాలి. రాష్ట్రాభివృద్ధి అవసరం లేదు. రాష్ట్రం ఏమైపోయినా ఫర్వాలేదు. అందుకోసం ఎంతకైనా తెగించే వ్యక్తి. జగన్ అనేభూతం రాజకీయంగా భూస్థాపితమైతేనే.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారు. రాష్ట్రాభివృద్ధికి బాటలు పడతాయి. రాష్ట్రంలో జగన్ భూతం వికృత రాజకీయాలు చేసినంతకాలం రాష్ట్రాభివృద్ధికి ఆటంకమే. పాలనా వ్యవస్థలను గాడిలో పెట్టడానికి, ప్రజల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మంచిదే! కాని.. ఓటమి దెబ్బతో ఫ్రస్టేషన్‌లో ఉండి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న ఏరేయకపోతే.. ఏపీకి ఎప్పటికైనా ప్రమాదమే. రాజకీయపక్షాలు, ప్రజలు ఈ విషయాన్ని గుర్తెరగాలి.

- నీరుకొండ ప్రసాద్

## ప్రపంచ యోగా దినోత్సవం..

# మన దేశానికి దక్కిన గొప్ప గౌరవం

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

విశాఖపట్నం (చైతన్యరథం): ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గొప్ప గౌరవమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలో శనివారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ సమక్షంలో సీఎం చంద్రబాబు కృషితో ప్రపంచ రికార్డు సాధించాం. యోగా విశిష్టతను రుగ్వేదం చెబితే.. దాన్ని మోదీ విశ్వవ్యాప్తం చేశారు. భారతీయ సనాతన ధర్మం విశిష్టతను యోగా ద్వారా ప్రపంచానికి తెలిపిన ఘనత మోదీదే. యోగా సాధకులు ఎంతటి దృఢ చిత్తంతో ఉంటారనేదానికి.. ఒత్తిడిని జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారనేదానికి మోదీ నిలువెత్తు ఉదాహరణ. యోగా భారతీయ జీవన విధానంలో ఒక ముఖ్య భాగం. భారతీయ సనాతన ధర్మం యావత్ మానవాళికి అందించిన వరం. ఇది శరీరం.. మనసు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. 'వన్ ఎర్త్.. వన్ హెల్త్' థీమ్‌ను విశాఖ వేదిక నుంచి ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని పవన్ పిలుపు ఇచ్చారు.



# యోగాతో రికార్డ్ సంతోషంగా ఉంది

***పాల్గొన్న ప్రజలకు అభినందనలు - ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర***



విశాఖపట్నం (చైతన్యరథం): యోగాతో ప్రపంచ రికార్డ్ సృష్టిం చడం సంతోషంగా ఉందని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించిన యోగాంధ్ర వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, గవర్న ర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు.

విశాఖ కేంద్రంగా యోగాంధ్ర కార్యక్రమం అద్భుతంగా జరిగిందని, ప్రపంచ దేశాలు విశాఖ వైపు చూసే విధంగా యోగాంధ్ర వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉంది. సుమారు 3 లక్షల మందితో యోగా నిర్వహించి గిన్నిస్ రికార్డు సాధించడం కూటమి ప్రభుత్వ ఘనత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.17 కోట్ల మందికి పైగా యోగాలో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డ్ సాధించడం గర్వంగా ఉంది. యోగాంధ్రలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకం అన్నారు. ప్రపంచ దేశాలకు యోగా ప్రాముఖ్యాన్ని తెలియజేసిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందన్నారు. యోగాను ప్రతిఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# యోగా డే విజయం.. అద్భుతం



**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

విశాఖపట్నం (చైతన్యరథం): అద్భుతం.. ఆమోఘం.. అనిర్వచనీయం...ఈ యోగం అని వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. విశాఖలో శనివారం నిర్వహించిన యోగా డే అద్భుత విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో మంత్రి సత్యకుమార్ పోస్ట్ చేశారు. సంకల్పబలం, ప్రణాళికా సామర్థ్యం, పర్యవేక్షణా పటిమ ఉంటే ఏదైనా సాధించవచ్చని విశాఖ వేదికగా జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిరూపించింది. సదుద్దేశంతో పాలకులు తీసుకునే నిర్ణయాలకు ప్రజలు మద్దతిస్తారని నెల రోజుల పాటు సాగిన యోగాంధ్ర కార్యక్రమం నిర్ధారించింది. దేశ, విదేశాల్లో ఆంధ్రప్రదేశ్ జూన్ 21న తన విశిష్టతను చాటుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించింది. ఈ ఘన విజయానికి కర్త, కర్మ, క్రియ అయిన ముఖ్యమంత్రికి శుభాభినందనలు. యోగాకు అంతర్జాతీయ ప్రాచుర్యాన్ని కల్పించి, ప్రజలను భాగస్వాములను చేసి, ఒక ఉద్యమాన్నే నిర్మించిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు.ఈ ఘన విజయానికి కారకులైన రాష్ట్ర ప్రజలు, అధికారులకు, కూటమి కార్యకర్తలకు ధన్యవాదాలు. మన దైనందిన జీవితంలో నేటి నుంచి యోగాను దినచర్యగా చేసుకుని నిష్కల్మషంగా, సదాలోచనలతో, మానసిక ప్రశాంతతతో జీవిద్దామని మంత్రి సత్యకుమార్ పిలుపు ఇచ్చారు.

# ప్రపంచం మొత్తం విశాఖవైపు చూసింది

**- యోగా డేతో అరుదైన రికార్డు**

**- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎనలేని కృషి**

**- మంత్రి అనగాని సత్యప్రసాద్**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ వేదికగా శనివారం నిర్వహించిన యోగాంధ్ర అరుదైన రికార్డ్‌ని సొంతం చేసుకుందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు తిరిగి చూసిందని అన్నారు. యోగాంధ్రను విజయవంతం చేయడంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఒక్క విశాఖలోనే కాక ఏపీవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికి పైగా ప్రజలు యోగాసానాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారన్నారు. ప్రజలు, కూటమి నేతలు, అధికారులు సమన్వయంతో యోగాంధ్రని విజయవంతం చేశారని మంత్రి అనగాని పేర్కొన్నారు.

# ఆరోగ్య యోగం

**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో యోగాంధ్ర**

**- ఆరోగ్యాంధ్ర సీఎం చంద్రబాబు సంకల్పం**

**- విట్ ప్రొఫెసర్ గోస్వామి, పెండ్యాల యామిని**







మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యా ర్థులు, కార్యాలయ సిబ్బంది యోగాసనాలు వేశారు. పాల్గొన్న విట్ ప్రొఫెసర్ అగమ్ గోస్వామి, పెండ్యాల యామిని యోగాసనాలు వేయించి ఆరోగ్యానికి యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గుతుంద న్నారు. ప్రతిఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి ఏవీ రమణ, పర్చూరి కృష్ణ మాట్లాడుతూ యోగాను ఆచరించడం వల్లే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు బలమైన సంకల్పంతో దేశాభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్నారు. శరీరానికి ఆరోగ్యమే ప్రధానం.. ఆరోగ్యంగా ఆనందంగా ఉండేందుకు యోగాను ఆచ రించాలి.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకువెళుతున్నారని పేర్కొన్నారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డ్ సాధించడం హర్షణీయం. యోగా భారతీయ సంస్కృతి.. నేడు ప్రపంచం అంతా ఆచరిస్తుందంటే అది భారత్, ప్రధాని మోదీ గొప్పతనమని తెలిపారు. వన్ ఎర్త్.. వన్ హెల్త్ యోగా ప్రధాన లక్ష్యమని వివరించారు.

## సీఎం చంద్రబాబు ప్రణాళిక, మంత్రి లోకేష్ పర్యవేక్షణ..

# అందరి కృషితో అరుదైన రికార్డు

- 3 లక్షల మందికి పైగా ఒకేసారి యోగాలో పాల్గొనడం ఒక చరిత్ర
- ప్రజల సహకారం, కూటమి నేతలు, అధికారుల సమన్వయంతో గిన్నిస్ రికార్డు
- స్వచ్ఛందంగా భాగస్వామ్యులైన విశాఖ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు
- విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



విశాఖపట్నం (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు యోగాంధ్రలో భాగస్వాములై విజయవంతం చేసిన ప్రజలు, కూటమినేతలు, అధికారులకు విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. నెలరోజుల పాటు కూటమి నేతలు, అధికారులు రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడి యోగాంధ్ర కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. ప్రజల సహకారం, అధికారులు, కూటమి నాయకుల సమన్వయంతో దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా విశాఖపట్నంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా డే అరుదైన రికార్డు సాధించిందని కొనియాడారు. అంతర్జాతీయ యోగా డే నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికకు మంత్రి లోకేష్ పర్యవేక్షణ ఇంత ఘన విజయం సాధించామన్నారు. సముద్ర తీరాన మూడు లక్షల మందికి పైగా ఒకేసారి యోగాలో పాల్గొనడం దేశ చరిత్రలోనే చాలా అరుదైన ఘటనన్నారు. యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ గిన్నిస్ బుక్ రికార్డుతో రాష్ట్ర ఖ్యాతి విశ్వవ్యాప్తమైందన్నారు. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులైన విశాఖ ప్రజలకు మంత్రి డోలా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం చంద్రబాబు ఆదేశం..

***టీడీపీ కార్యకర్తకు రూ.3 లక్షలు ఆర్థిక సాయం***



అమరావతి (చైతన్యరథం): విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని రాణిగారితోట ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మాలకొండయ్యకు వైద్యం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ. 3లక్షలు ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ మొత్తాన్ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య చేతుల మీదుగా శనివారం బాధితుడికి అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ... పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తలను పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఎప్పటికీ మరచిపోరన్నారు. వారికి పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుంది. కార్యకర్తే అధినేత అనే నినాదంతో కార్యకర్తలకు కష్టం రానీకుండా లోకేష్ చూసుకుంటు న్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తకు అండగా నిలుస్తామని ఈ సందర్భంగా వర్ల రామయ్య స్పష్టం చేశారు.

## గిన్నిస్ రికార్డ్స్ సాధించిన విశాఖ 'యోగాంధ్ర'

●యోగాంధ్ర విజయవంతం కావడంపై మంత్రి సవిత హర్షం



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలోని ఆర్కే బీచ్ వద్ద శనివారం ఉదయం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన గిన్నిస్ రికార్డ్స్ సాధించిన యోగాంధ్ర కార్యక్రమంలో సహచర మంత్రులతో కలిసి యోగాసనాలు వేశారు. తెల్లవారుజామున 4 గంటలకే తనకు కేటాయించిన కంపార్ట్‌మెంట్‌కు చేరుకున్న మంత్రి సవిత... గిన్నిస్ రికార్డ్స్ సాధించిన విశాఖ యోగాంధ్ర కార్యక్రమంలో పాలుపంచుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నడం తన పూర్వ జన్మ సుకృతమన్న మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు లక్ష్య సాధనకు కృషి చేసిన వారందరికీ పేరు పేరునా మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. తనకు కేటాయించిన ఎస్.కోట, విజయనగరం, గజపతినగరం, నెల్లిమర్ల, ఎచ్చెర్ల నియోజక వర్గ కూటమి నాయకులకు, అధికారులకు, నియోజకవర్గ వాసులకు కూడా మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధయినా, సంక్షేమమైనా, మీరే కార్యక్రమమైనా... దిగ్విజయం చేయడం సీఎం చంద్రబాబుకే సాధ్యమవుతుందని మరోసారి రుజువైందని మంత్రి సవిత తెలిపారు. విశాఖ యోగాంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన నరేంద్ర మోడీకి మంత్రి సవిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యోగాంధ్ర నిర్వహణ కోసం రాష్ట్రం మొత్తాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి లోకేష్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



విశాఖపట్నం (చైతన్యరథం): శనివారం ఆర్కే బీచ్‌లో కూటమి ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లతో కలిసి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. యోగ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని, శరీరక శక్తిని మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుందన్నారు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం యోగ కేవలం ఆసనాలే కాదు యోగ అంటే మన జీవన విధానాన్ని జీవిత క్రమశిక్షణ అలవరిస్తుంది కాబట్టి యోగాను ప్రతి ఒక్కరం అనుసరిద్దామన్నారు.

## యోగాతో ప్రశాంతత : ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు



జరిగి యోగాసనాలు అనుసరించారు. విశాఖ వేదికగా జరిగిన యోగ వేడుకలను స్క్రీన్ మీద తిలకించారు. అనంతరం ఈ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ...

అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా... శనివారంర అమరావతిలోని, పాత మ్యూజియం ప్రాంగణంలో జరిగిన యోగ వేడుకల్లో టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పాల్గొన్నారు. నాయకులు, అధికారులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఈ కార్యక్రమం ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రశాంతత అవసరమని, అది యోగాతో సిద్ధిస్తుందన్నారు. యోగ విశిష్టతను ప్రపంచానికి చాటెందుకు.. విశాఖ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబునాయుడు గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం మ్యూజియంలోని పురావస్తు వస్తువులను, విగ్రహాలను పరిశీలించారు.

## సమష్టి కృషితో యోగాంధ్ర విజయవంతం : అచ్చెన్నాయుడు

●అధికారులనూ, ప్రజలను, సమన్వయకర్తలను అభినందించిన వైనం

●కూటమి నాయకులు కృషి అమోఘం ఈ ఆనందం అనిర్వచనీయం



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చింది. ఇందులో భాగంగా గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని విశిష్ట రీతిలో మారుమూల పల్లెలకు సైతం యోగా ప్రాధాన్యం వివరించే విధంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ కేంద్రంగా.. చల్లని సముద్ర తీరాన చల్లని గాలుల నడుమ శనివారం ఉదయం సుమారు 3 లక్షల మందితో... నిర్వహించిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం విజయవంతం కావడంతో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజలు భాగస్వామ్యంతోనే ఇంతటి అపూర్వ విజయాలను నమోదు చేయడం గిన్నిస్ బుక్ రికార్డును సొంతం చేసుకోవడం సాధ్యం అయిందని అందుకు కృషి చేసిన శ్రమకోర్చిన యంత్రాంగానికి శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. ఇదే సందర్భాన కూటమి పార్టీల కార్యకర్తలు ఎంతో సమన్వయంతో యోగ సాధకులను ఇక్కడి ప్రాంగణానికి తీసుకుని వచ్చి అంతే బాధ్యతతో మళ్లీ గమ్య స్థానాలకు చేర్చిన వైనం అభినందనీయం అని, ఎక్కడా ఎవ్వరికీ ఏ ఇబ్బంది తలెత్తకుండా వారంతా చేసిన కృషి అమోఘం అని ఈ ఆనందం తనకొక అనిర్వచనీయం అని అన్నారు.

**రహదారుల అభివృద్ధి పనులు వేగవతంతం చేయాలి**

నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రహదారులు, భవనాల శాఖ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై శనివారం రహదారులు, భవనాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రికి వివరించిన అధికారులు, చెట్లతాండ్ర, డిజిపురం, లక్ష్మందిద్ది మర్రిపాడు రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి రూ.3.70కోట్ల రూపాయిలు, అదేవిధంగా నౌపడ, దమరకం 13 కిలోమీటర్ల పరిధిలో రూ.6కోట్ల రహదారి పనులకు సంబంధించిన అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని వివరించారు.

## పంచాయతీల ప్రగతిలో ఉద్యోగులు, ప్రజలు భాగస్వాములు కావాలి

విజయనగరం (చైతన్యరథం): పంచాయతీల్లో చెత్తను సంపద సృష్టి కేంద్రాలుగా మార్చాలని సహాయ పంచాయతీ అధికారి శిరీష రాణి కోరారు. శనివారం విజయనగరం ద్వారపూడిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పరిసరాల పరిశుభ్రతపై చైతన్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా, చెరువు ప్రాంతంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. పంచాయతీల అభివృద్ధిలో ఉద్యోగులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఆదాయం పెంపు దిశగా... డ్వాక్రా మహిళలకు వెదురు సాగు



విశాఖపట్నం (చైతన్యరథం): డ్వాక్రా మహిళల ఆదాయం పెంచాలనే లక్ష్యంతో వారితో వెదురు సాగు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వెదురు ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికను రూపొందించారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 10 వేల మంది మహిళలను ఈ దిశగా ప్రోత్సహించనున్నారు. అధికారులు ఇప్పటికే 2 వేల మందిని ఎంపిక చేశారు. ఈ నెలాఖరు నాటికి 5 వేల మందిని ఎంపిక చేసి, వచ్చే నెల నుంచి సాగు మొదలు పెట్టాలని కసరత్తు చేస్తున్నారు. ఇండస్ట్రీ ఫౌండేషన్ సంస్థతో గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) సహకారంతో సాగులో సలహాలు, సాంకేతిక సహకారం అందించేందుకు అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు.

**ఉచితంగా మొక్కల పంపిణీ:** ఆహార పంటల ఉత్పత్తి తగ్గకుండా మొదట 30 సెంట్లలో వెదురు సాగును ప్రారంభిస్తారు. ఉపాధి హామీ పథకం కింద ఉచితంగా మొక్కలు అందిస్తారు. సాగు ఖర్చులు కూడా చెల్లిస్తారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు చేస్తున్నవి కాకుండా బార్బుసా టుల్డా, బార్బుసా న్యూటన్స్ అనే రకాలను త్రిపుర నుంచి తెప్పించనున్నారు. మొదటి దశలో అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, ప్రకాశం, నంద్యాల, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో సాగు చేపట్టనున్నారు.

## యోగాంధ్రతో గిన్నిస్ బుక్ రికార్డ్ : ఎంపీ కలిశెట్టి

విశాఖపట్నం(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు యోగాంధ్రలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలి పారు. శనివారం విశాఖలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ప్రపంచస్థాయిలోనే ఒక గుర్తింపు పొందిన మహానగరం. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్.. ఆ తరువాత విశాఖపట్నం ఉండేది. యోగాంధ్రతో గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించడం శుభపరిణామం. నేడు ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తుందంటే చంద్రబాబే కారణం. జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఉత్తరాంధ్రను ధ్వంసం చేశారు. కూటమి వచ్చాక ఉత్తరాంధ్రలో భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ, ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతూ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. యోగాంధ్ర దే' సందర్భంగా యోగాపై ప్రజలలో చైతన్యం ఉప్పొంగింది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు స్వయంగా పాల్గొనడంతో అందరిలోనూ అవగాహన పెరిగింది. తాను సూర్యదేవాల యంలో ప్రత్యేక పూజలు చేసి విజయనగరం నుంచి విశాఖపట్నం వరకు సైకిల్‌పై తొమ్మిది గంటలు ప్రయాణం చేసి వచ్చి యోగా డేలో పాల్గొన్నట్లు చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమం విజయ వంతంగా అమలు చేయడంతో వైసీపీ నాయకులు దుష్ప్రచారానికి పూనుకున్నారు. జగన్‌రెడ్డి గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లను పరామ ర్శించడానికి వెళుతూ ఎటువంటి సందేశాలు ఇస్తున్నారో అర్థమైంది. ఆయన పర్యటనలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. దేశమంతా మెచ్చు కుంటున్న యోగాంధ్రపై కూడా విమర్శలు చేస్తున్నారు. ప్రజలను భయాందోళనలకు గురి చేసి పారిశ్రామి కవేత్తలు రాకూడదనే కుట్రలు పన్నుతున్నారన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు.

# యోగాంధ్ర గ్రాండ్ సక్సెస్... 3 లక్షలకు పైగా హాజరు



విశాఖపట్నం (చైతన్యరథం): నెల రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న యోగాంధ్ర యజ్ఞం ఫలించింది. యోగాంధ్ర పేరుతో విశాఖలో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగాడే కార్యక్రమం దిగ్విజయమైంది. యంత్రాంగమంతా మోహరించి చేసిన కృషి క్షేత్రస్థాయిలో సత్ఫలితాన్నచ్చింది. ప్రభుత్వం చేసిన కృషికి ఫలితంగా లక్షలాది మంది ప్రజలు తెల్లవారుజాము నుంచే స్వచ్ఛందంగా తరలివచ్చి యోగాడే వేడుకల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమానికి తిరుగులేని విజయాన్ని కట్టబెట్టారు. అందరి కృషి, భాగస్వామ్యానికి బోనస్‌గా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు యోగాంధ్ర వశమయ్యాయి. విశాఖ నగరం యోగాముద్ర వేసింది. విశాల సాగర తీరంలో ఆసనాలు కొత్త అలలను తలపించాయి. 11వ అంతర్జాతీయ యోగాడే కార్యక్రమానికి వేదికైన విశాఖ యోగా విన్యాసాలతో పులకించింది. విశాఖ సాగర తీరాన 3 లక్షల మందికి పైగా ప్రజలు ఒక్కచోటకు చేరి యోగా ఆసనాలతో ఆకట్టుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, లోకేశ్ సహా రాష్ట్ర మంత్రులతోపాటు లక్షలాది మంది ప్రజలు యోగా గురువులు, ప్రావీణ్యుల ఆధ్వర్యంలో తనువు, మనసును ఏకం చేస్తూ యోగా ముద్రలు వేశారు. లక్షలాది మంది ప్రజలు విశాఖ తీరానికి: 'యోగా ఫర్ వన్ ఎర్త్ -వన్ హెల్త్' నినాదంతో 11వ అంతర్జాతీయ యోగాడే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు లక్షలాది మంది ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై యోగాసనాలు వేశారు. ఉదయం 7 గంటల నుంచి 7 గంటల 45 వరకు అంటే 45 నిమిషాలపాటు ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు, గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లోకేశ్ సహా మంత్రులు, ప్రజలు యోగాసనాలు, యోగముద్రలు వేశారు. ఉదయం 5 గంటల నుంచే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం సహా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు విశాఖ తీరానికి చేరుకున్నారు. తమకు కేటాయించిన స్థలంలో ఆసీనులై ఉత్సాహంగా యోగాసనాలు చేశారు.

**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో స్థానం:**

విశాఖ వేదికగా 3 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్న యోగంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో స్థానం దక్కించుకుంది. 2023లో సూరత్ యోగా నెలకొల్పిన రికార్డును విశాఖ యోగాంధ్ర బద్ధలుకొట్టింది. సూరత్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో లక్షా 47 వేల మంది పాల్గొనగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి వేదికైన విశాఖలో 3 లక్షలకు మించి ప్రజలు భాగస్వాములయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో యోగాంధ్ర ఈ గిన్నిస్ రికార్డును సాధించింది. యోగాడేను పురస్కరించుకొని తపాలాశాఖ విడుదల చేసిన ప్రత్యేక స్మారక స్టాంప్‌లతో కూడిన ఆల్బమ్‌ను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రధాని మోదీకి అందజేయగా ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు.

# రూ.50 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): ఆర్థిక పరమైన కష్టాలతో ఇబ్బందులు పడుతున్న మూడు కుటుంబాలకి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందించి ఆపన్న హస్తం అందించి ఆదుకున్నారు. వివరాల్లోకెళ్తే రామచంద్రపురంలోని రాజబాబు నగర్‌కు చెందిన అయినవిల్లి స్వర్ణ ఇటీవల తన భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. స్వర్ణ ఆర్థిక స్థితిని కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా ప్రతినెల రూ.5 వేలు ఆర్థిక సహాయం అందిస్తానని, టిడ్ కో గృహ సముదాయంలో ఒక ఫ్లాట్ ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రి మానవత్వానికి, సహాయ గుణానికి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే స్థానిక 16 వార్డు చప్పిడివారి సావరంకు చెందిన ఎర్రగంటి శ్రీదేవి కుమారున్ని వీధి కుక్కలు కరిచి తీవ్రంగా గాయపరిచాయి. ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు చెక్కు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఐదో వార్డు రాజబాబు నగర్ కు చెందిన ఇందుర్తి సురేష్ కుటుంబానికి రూ.20 వేలు వెరసి మొత్తం రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే యరపతినేని



గురజాల (చైతన్యరథం): 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని నందమూరి తారకరామారావు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిర్వహించిన "యోగా" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో విద్యావంతులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, యోగా గురువులు, యోగ సాధకులు, ప్రజలు, మహిళలు, యువత, కూటమి నాయకులు మరియు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం యోగా సాధకులకు ప్రశంసా పత్రాలను యరపతినేని అందజేశారు.

# కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో యోగా దినోత్సవ వేడుకలు

కొవ్వూరు (చైతన్యరథం): 11వ యోగ అంతర్జాతీయ దినోత్సవం... సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గంలోని గోష్పాద క్షేత్రంలో జరిగిన యోగా దినోత్సవ వేడుకల్లో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యోగా అనేది ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఆచరించాలని యోగా అనేది ప్రతి మనిషిలోనే ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తుందని శనివారం వైజాగ్‌లో జరిగిన యోగాడే ప్రపంచంలోనే రికార్డును సృష్టిస్తుందని ప్రపంచం మొత్తం మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఎన్‌ఆర్‌ఐ కువైట్ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నారా భువనేశ్వరి, కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు






గల్ఫ్ (చైతన్యరథం): ఎ.న్.ఆ.ఐ తెలుగుదేశం కువైట్ ఆధ్వర్యంలో గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి అధ్యక్షతన నారా భువనేశ్వరి, కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు, జనసేనపార్టీ కార్యకర్తలు పాల్గొన్న ఈ కార్యక్రమములో గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి మాట్లాడుతూ... నారా భువనేశ్వరి ఎన్నో బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా, హెరిటేజ్ సంస్థ చైర్మన్‌గా, తలసేమియా బాధితులకు అండగా, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినపుడు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆమె అందిస్తున్న సేవలు, బ్లడ్ డొనేషన్ ద్వారా ఎంతో మంది ద్వారా రక్తం సేకరించడం, అవసరానికి రక్తం అందుబాటులో ఉంచి ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నారని, ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చంద్రబాబుని అక్రమ నిర్బంధం చేసినపుడు ఆమె అనుభవించిన బాధ వర్ణించలేమని, నిజం గెలవాలని ఆమె ప్రజల్లోకి వచ్చి కార్యకర్తలకు భరోసా ఇచ్చారని అన్నారు. చంద్రబాబు అరెస్టు వార్త విని కొంతమంది మరణించడం ఆమె తీవ్రంగా కలిచివేసింది అని తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యం అంటూ భర్తకు అండగా ఉంటూ కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తోన్న నారా భువనేశ్వరికి ప్రవాసాంధ్రుల తరుపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సౌమ్యుడు, బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉన్న నాయకుడు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనం.. యోగాతో సౌభాగ్యం

**●నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ**

**●రంగన్నగూడెంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం**



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపుల పాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో శనివారం ఉదయం గ్రామస్థులు, విద్యార్థినీ విద్యార్థులు, రైతులు, డ్వాక్రా గ్రూపు సభ్యులతో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ సి.హెచ్. తేజస్విని విద్యార్థినీ విద్యార్థులకు, గ్రామస్తులకు వివిధ యోగాసనాలు వేయించటం ద్వారా యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... యోగా సాధన వల్ల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధి సాధ్యమౌతుందని, యోగాను విద్యార్థులు చిన్నప్పటి నుంచి అలవర్చుకోవాలని ఇది మన దైనందిన జీవితంలో భాగమై వ్యసనంగా మారాలని పిలుపునిచ్చారు. శనివారం విశాఖపట్నంలో యోగాంధ్ర 2025లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో 3 లక్షల మందితో యోగ సాధన చేయించి గిన్నిస్ బుక్లో రికార్డు సాధించటం గొప్ప విషయమని అలాగే యువ నాయకులు, విద్యా శాఖామంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యలో వారానికి ఒకరోజు యోగా కార్యక్రమం పెడతామని చెప్పటం విద్యార్థినీ విద్యార్థులకు చాలా ఉపయోగమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీ నారాయణ, పంచాయితీ కార్యదర్శి ఎస్. పద్మ, ఇ.ఓ.ఆర్.డి. లక్ష్మయ్య, గ్రామ ప్రముఖులు కసుకుర్తి రాధాకృష్ణమూర్తి, పుసులూరి పూర్ణ వెంకట ప్రసాద్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జాస్మిన్, డ్వాక్రా గ్రూప్ లీడర్ పుట్టి కృష్ణకుమారి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మవరపు వెంకటరమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ సి.హెచ్ పాల్గొన్నారు.

# చంద్రబాబు పిలుపునకు ప్రజల స్పందనతోనే గిన్నిస్ రికార్డ్: చీఫ్ విప్ జీవీ

**●యోగాంధ్ర వేడుకలకు భీమిలి నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన**



భీమిలి (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపునకు ప్రజల విశేష స్పందనతోనే గిన్నీస్‌రికార్డు సాధ్యమైందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు. ప్రధానమంత్రి రావడం, ముఖ్యమంత్రి పిలుపునివ్వడం, అందుకు అనుగుణంగా ప్రజా ప్రతిప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే ఊహించిన దానికంటే భారీ స్పందన వచ్చిందన్నారు. విశాఖ తీరంలో 3.01లక్షలమందితో యోగాసనాలకు గిన్నిస్ రికార్డు వచ్చిన సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. గిన్నిస్ రికార్డు సాధించడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు మహిళలు, విద్యార్థులు అందరు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొని యోగాంధ్రను విజయవంతం చేశారంటూ అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు ద్వారా యోగా ప్రాధాన్యతపై రాష్ట్రమంతా చైతన్యం వచ్చిందన్న జీవీ ప్రధానమంత్రి మోదీ ఐక్యరాజ్యసమితిలో 11ఏళ్ల క్రితం ప్రపంచయోగా దినోత్సవానికి ఆమోదం తీసుకు రావడం అందుకు అసలైన నాంది అన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, ఆనందం రెండూ సాధించవచ్చని, శరీరం, మనస్సు, ఆత్మకు అనుసంధానానికి అదొక ఉత్తమ మార్గమన్నారు. యోగాను జీవితంలో భాగస్వామ్యం చేసు కుంటే లక్ష్యాలను సాధించడానికి ఏకాగ్రత ఉంటుందని తెలిపారు. పతంజలి మహర్షి 5వేల సంవత్సరాల క్రితం ఇచ్చిన యోగాను ఎంతోమంది మహానుభావులు ముందుకు తీసుకుని వచ్చారన్న జీవీ చంద్రబాబు కృషితో నేడు ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రతి గ్రామగ్రామాన దీనికి ఆచరణలోకి తీసుకు వచ్చే అవకాశం వచ్చిందన్నారు. మంత్రి లోకేష్ చొరవతో ప్రతి స్కూల్‌లో యోగాను ప్రవేశపెట్టడం, ప్రతివారం సాధన చేయించడం చాలా మంచి విషయమని చెప్పారు. దానివల్ల పిల్లలకు ఏకాగ్రత, మానసిక ఆనందం, లక్ష్యాల పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు.

# యోగాంధ్ర... రేపటి ఆరోగ్యం... అభివృద్ధి ఆంధ్రాకు బాటలు వేయనుంది

**●మంత్రుల సమిష్టి పనితీరు... అధికారుల చక్కని సమన్వయంతో యోగాంధ్ర ఊహించినదానికంటే మిన్నగా విజయవంతమైంది :ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): "చేపట్టిన ప్రతి పనిని... రాష్ట్రప్రజలు సహా ప్రపంచమే మెచ్చేలా చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి మంత్రులు సమిష్టి కృషి, అధికారుల సమన్వయం కలగలిసి యోగాంధ్ర కార్యక్రమం ఊహించినదానికంటే అద్భుతంగా విజయవంతమైంది. నేటి యోగాంధ్ర.. రేపటి ఆరోగ్యం, అభివృద్ధి ఆంధ్రాకు బాటలు వేయనుంది. 3లక్షల మందికి పైగా యోగాంధ్రలో ప్రత్యక్షంగా పాల్గొనడంతో పాటు, 22,122 మంది గిరిజన విద్యార్థుల యోగాసనాలు గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించడం రాష్ట్రానికే గర్వకారణం. సూరత్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ని తలదన్ని... విశాఖ యోగాంధ్ర వేడుకలు పలు రికార్డులు సాధించాయి. ఇది నిజంగా ప్రతి తెలుగువాడు గర్వించాల్సిన విషయం. యోగాంధ్ర నిర్వహణలో భాగంగా కీలక బాధ్యతలు అప్పగించి, ప్రపంచం గర్వించే విజయంలో భాగస్వామిని అయినందుకు ఎంతో సంతోషంగా ఉంది. చంద్రబాబు పిలుపునకు స్పందించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి యోగాంధ్రలో పాల్గొన్నవారికి.. యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎక్కడికక్కడ యోగాసనాలు వేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రజలు.. ప్రభుత్వ యంత్రాంగం ప్రణాళిక ప్రకారం పనిచేస్తే ఫలితం ఎంత గొప్పగా ఉంటుందో యోగాంధ్ర ద్వారా నిరూపితమైంది. ఈ యోగా ఒరవడి ఇలానే కొనసాగి.. రాష్ట్ర ప్రజల జీవితాల్లో యోగాభ్యాసం దినచర్య కావాలి. అప్పుడే చంద్రబాబు సంకల్పించినట్టుగా రాష్ట్రం స్వల్పకాలంలోనే ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుతుంది.

**చంద్రబాబు యోగాంధ్ర ప్రపంచఖ్యాతి తెస్తే.. జగన్ పాలన ప్రపంచానికి దూరం చేసింది**

ప్రపంచమంతా యోగాంధ్రను కొనియాడుతుంటే, దుష్ప్రచారమే ఊపిరిగా బతికే కొందరు ప్రజల సొమ్ము వృథా చేశారంటూ పెడార్థాలు తీస్తున్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠ, ముఖ్యమంత్రి పరపతి పెరగడాన్ని జీర్ణించుకోలేకనేవారు తమ అసూయ వెళ్లగక్కుతున్నారు. యోగాంధ్ర నిర్వహణకు కేంద్రం రూ.7.5కోట్లు కేటాయించిందనే విషయం తెలియని మందబుద్ధులకు ఏం చెప్పినా ఉపయోగం లేదు. గిన్నిస్ వారు గుర్తించిన విజయాన్ని గుర్తించలేని స్థితిలో ఉన్నందుకు వారు తమపై తామే సిగ్గుపడాలి. ప్రజలిచ్చిన అధికారాన్ని దుర్వినియోగంచేసి, వారి సొమ్మును రంగులు.. రాళ్లు.. ఆఖరికి కోర్టు వాయిదాలకు వెచ్చించినవారు అలా మాట్లాడటం సిగ్గుచేటు. చంద్రబాబు తలపెట్టిన యోగాంధ్ర రాష్ట్రానికి ప్రపంచఖ్యాతి తీసుకొస్తే.. జగన్ విధ్వంసక.. వినాశకర పాలన ఏపీని ప్రపంచపటంలోనే లేకుండా చేసింది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# సూర్యలంక సముద్రీరంలో అంతర్జాతీయ యోగదినోత్సవం

**● యోగాసనాలు వేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేసన నరేంద్రవర్మ, ఎం.ఎం కొండయ్య**



బాపట్ల (చైతన్యరథం): సూర్యలంక సముద్రతీరంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగా కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మ రాజుతో కలిసి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కేర్ యోగా నాచురోపతి మెడికల్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన యోగా ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ... యోగాంధ్రవలన ఆరోగ్యం, ఆనందం ప్రతి మనిషికి దక్కాలని ఆయన అన్నారు. యోగాంధ్రను ఒక ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు ఎక్కించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. యోగాంధ్ర ద్వారా యోగాను నేర్పించడం, ప్రతిరోజు చేయించడం, యోగాను రోజు చేయటం వలన మంచి ఆరోగ్యంతో మన దైనందిన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటామని, తెలివిగా ఆలోచిస్తామని ఆయన అన్నారు. యోగాను ప్రతిరోజు అలవర్చుకోవాలి, దానివల్ల ఆరోగ్యం, ఆనందమే కాకుండా కుటుంబానికి తద్వారా దేశానికి మేలు చేసే ఆలోచన ఉంటుందన్నారు. మనందరం బాగుండాలి కలిసి ఉండాలి అని అన్నారు. ఎన్నో మతాలు, కులాలు, దైవాలు, దైవత్వాలు, సాంప్రదాయాలు, సంస్కృతులు కలిసి ఉన్న భారతమాత ముద్దుబిడ్డలం అని అన్నారు. భారతదేశంలో పుట్టినందుకు మనందరం గర్వపడాలని అన్నారు. రాష్ట్రంలో మనలను మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఇంత ఘనంగా నిర్వహించడానికి కారుకులైన అధికారులను, యోగా గురువులను జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య శాలువా మరియు మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం మొత్తం ఆంధ్ర వైపు చూస్తుంది

**● ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించడం ద్వారా ప్రపంచం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కిందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 11వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 3లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖపట్నంలో నిర్వహించడం ద్వారా ప్రపంచ రికార్డు సృష్టించామని, ఇవి తెలుగు వారందరూ గర్వపడేక్షణాలుగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావడం సంతోషకరమన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ప్రపంచానికి అందించి జూన్ 21వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవంగా నిర్వహించేందుకు ప్రధాని మోడీ చేసిన కృషి మరువలేనిదన్నారు. మోడీ చేసిన కృషి వల్ల ప్రపంచంలో అన్ని దేశాల్లో యోగా సాధన చేస్తున్నారని తెలిపారు. శారీరక, మానసిక, ప్రశాంతతకు యోగ ఉపకరిస్తుందని అనునిత్యం యోగ సాధన చేయడం ద్వారా పలు రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. దైనందిని జీవితంలో ఎంతో ఉపయోగకరమైన యోగాను భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# రోజూ 30 నిమిషాల యోగాతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత: లంకా దినకర్



విజయవాడ (చైతన్యరథం): యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని శరీరం, మనసును సమతుల్యతను కలిగించే జీవన విధానమని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఎస్‌డీపీఎస్ కార్యాలయంలో శనివారం యోగా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఈడీ అలపర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు యోగాంధ్రలో భాగంగా ఉదయం 6 గంటలకే ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయానికి చేరుకొని యోగా శిక్షకుల సూచనల మేరకు పలు రకాల యోగాసనాలు చేశారు. దాదాపు గంట పాటు ప్రాణయాం, యోగా, తదితర ఆసనాలను అభ్యసించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ... యోగాంధ్ర ద్వారా ఆరోగ్యాంధ్రగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రోజుకు 30 నిమిషాలు యోగా చేస్తే శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు. ఏపీఎస్‌డీపీఎస్ ఈడీ అలపర్తి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఈ యోగా దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులంతా యోగాసనాలను అభ్యసిస్తూ ప్రపంచ యోగాదినోత్సవ సమ్మేళనానికి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక 1.30 లక్షలకుపైగా ప్రాంతాల్లో 2.40 కోట్ల మంది ప్రజలు ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు అభ్యసించచడం అభినందనీయమని పేర్కొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# యోగాతో పరిపూర్ణ జీవనం సాధ్యం

**జిల్లాలో 11 లక్షల మంది యోగ సాధనకు పేర్లు నమోదు,**
**హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనకు సీఎం చంద్రబాబు కృషి , ఎంపీ వేమిరెడ్డి, కలెక్టర్ ఓ.ఆనంద్**

నెల్లూరు, (చైతన్యరథం): యోగా నిత్య జీవితంలో భాగం కావాలని, యోగాతో సంపూర్ణ ఆయురారోగ్యాలు సమకూరతాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నెల్లూరు పరిధిలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని యోగాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా సాధనలో పాల్గొని యోగాసనాలు వేశారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2015 జూన్ 21వ తేదీన యోగ దినాన్ని ప్రారంభించారని అప్పటి నుండి నిరవధికంగా జూన్ 21న ప్రతి సంవత్సరం యోగా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది వన్ ఎర్త్, వన్ హెల్త్ నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ ఏడాది యోగాకు రాష్ట్రంలో 2 కోట్ల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో 7000 ప్రదేశాలలో సంసిద్ధులైన యోగా ట్రైనర్లతో నిర్వహించామన్నారు. సుమారుగా పదివేల మంది ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో యోగా కార్యక్రమంలో పాల్గొన్నారని వివరించారు. స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు వ్యాఖ్యతగా వ్యవహరించగా జిల్లా నోడల్ అధికారిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ ఆర్. కె. యతిరాజు వ్యవహరించారు. శ్రీమతి సెలీనా, శ్రీమతి అరుణ సారధ్యంలో యోగా ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎవెన్యూ స్కూల్ విద్యార్థినులు సహస్ర, లయ శ్రీ, జనన్యా నిర్వహించిన యోగ విన్యాసాలు. విశేషంగా అలరించాయి. అదేవిధంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు హోల్డర్ అరుణ నిర్వహించిన ఏకపాద పద్మాసనం అలరించింది. కార్యక్రమం అనంతరం యోగా కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్, ట్రైనర్లు సుకన్య, శైలజ, పద్మజ ,ప్రసూన, గాయత్రి, ప్రసన్న తదితరులకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, డి ఆర్ ఓ ఉదయభాస్కర్, ఆయుష్ శాఖ అధికారి గోవిందప్ప, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మోహన్ రావు, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.








ఒంగోలు నగరంలోని మినీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర-2025లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, కలెక్టర్ అన్సారీయాతో కలిసి పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధనరావు

**సీఎం చంద్రబాబు చేతుల మీదుగా**

# త్వరలో వీఆర్ హైస్కూల్ ప్రారంభం

**మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**- ఈనెల 30వ తేదీ నుంచి ప్రారంభం**

నెల్లూరు విఆర్ హైస్కూల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారి ఆధ్వర్యంలో చేపడుతున్న ఆధునీకరణ పనులు చివరి అంకానికి చేరుకున్నాయి. శనివారం వి ఆర్ హైస్కూల్లో శరవేగంగా జరుగుతున్న పనులను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. నిరుపయోగంగా మారిన కాలేజ్ భవనాలను పరిశీలించి అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ , ప్లే ఎక్విప్ మెంట్ లను మంత్రి పరిశీలించారు. అందరూ ఆశ్చర్య పడేలా వీఆర్ హై స్కూల్ ను సిద్ధం చేసిన ఎన్సీసీ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నడిబొడ్డులో ఉన్న వీఆర్ హైస్కూల్‌ని గత ప్రభుత్వం అనాలోచితంగా మూసేసిందని మండిపడ్డారు. తాను చదివిన స్కూల్ కి పూర్వ వైభవం తెస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్నారు. ఆ మాట ప్రకారం వీఆర్ హై స్కూల్ ని అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వీఆర్ ని అద్భుతంగా తీర్చిదిద్దిన ఎన్సీసీ సిబ్బందితోపాటు తన కుమార్తెలను అభినందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ నెల 30 నుంచి స్కూల్ లో క్లాస్ లు ప్రారంభం కానున్నాయని ప్రకటించారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా భవనాల ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,కార్పొరేషన్ కమీషనర్ నందన్, టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# యోగాతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

**దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, చైతన్యరథం): పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో శనివారం ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా యోగాంధ్ర - 2025 కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కూటమి నేతలు, మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మితోపాటు టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , దర్శి సర్కిల్ రామారావు, దర్శి మండల శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, జాన్సీ హాస్పిటల్ అధినేత కోటిరెడ్డి, దర్శి మండలటీడీపీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ మాడపాకుల శ్రీనివాసరావు, నాయకులు తిండి నారాయణ రెడ్డి, జనసేన నాయకులు పుప్పాల పాపారావు దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్న, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, స్కూల్ విద్యార్థులు, మహిళలు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.






కోవూరు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కోవూరులో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోవూరులోని బాలికల పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు వందలాదిగా పాల్గొన్న స్థానిక ప్రజలతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు.

# వైద్యశిబిరం విజయవంతం

కందుకూరు, (చైతన్యరథం): జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి భారీగా వృద్ధులు హాజరయ్యారు. హాజరైన వారికి బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి అనంతరం కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేశారు.



# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**పాల్గొన్న టీడీపీ నేతలు ధర్మవరం, సుబ్బారావు, డాక్టర్ గణేష్ కుమార్**

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు సిటీలోని 47వ డివిజన్లో అధికంగా నమోదైన కారణంగా మంత్రి నారాయణ అందరికీ అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా 47వ డివిజన్‌లో కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇన్చార్జి గణేష్ కుమార్ కేంద్రాన్ని ప్రారంభించారు. మహిళలు ఇబ్బందులు పడకుండా స్వయం ఉపాధితో ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని మంత్రి భావిస్తున్నారన్నారు. మంత్రి నారాయణకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ టీం సభ్యులు ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, కంచి కృష్ణ, సిద్ధ కళాచారి, వీరమల్లు చంద్ర, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

డోన్, (చైతన్యరథం0: దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డోన్ పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. 2015లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రతిపాదన మేరకు, ఐక్యరాజ్యసమితి ఈ దినాన్ని అధికారికంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని మన శరీరానికి ఆరోగ్యం, మనసుకు శాంతిని, ఆత్మకు శక్తిని అందిస్తుందన్నారు. ఇప్పటికే రెండు కోట్ల మందికి పైగా నమోదు చేసుకోవడం గర్వకారణమన్నారు. ఈ ఘనత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించనుందన్నారు.

**నందికొట్కూరులో...**

నందికొట్కూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జీవితాల్లో యోగా ఒక భాగమవ్వాలన్నారు. ఇది శరీరానికి ఆరోగ్యం, మనస్సుకు ప్రశాంతత,





ఆత్మకు బలం కలిగించగలదు. అందుకే ఈ యోగా దినోత్సవం సందర్భంలో మనమందరం యోగాన్ని అనుసరించేందుకు ముందడుగు వేయాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

**పాణ్యంలో...**

పాణ్యం, (చైతన్యరథం): కల్లూరు మండలం, చిన్నటేకూరు గ్రామం, అంబేద్కర్ గురుకులం విద్యాలయంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని యోగాసనాలు ఆచరించారు. ఈ సందర్భంగా మన శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగాను మన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

పత్తికొండ, (చైతన్యరథం): పట్టణంలోని తేరు బజారులో మెగా యోగ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. ప్రతీ వ్యక్తి రోజు 40 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ భరత్ నాయక్ పత్తికొండ పట్టణ సీఐలు జయన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా



**పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్**

పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ మన పూర్వీకుల నుండి వచ్చిన గొప్ప సంపద యోగా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా యోగ ఆంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని గిన్నిస్ బుక్ ప్రపంచ రికార్డును నమోదు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే పత్తికొండలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మనకు ఎదురవుతున్న సవాళ్లు, జీవన విధానం నేపథ్యంలో యోగ సాధన కీలకంగా మారింది అన్నారు. మనం ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించడానికి యోగ సాధన తోడ్పడుతుందన్నారు. ఒత్తిడి, ఆందోళనల నుండీ ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ యోగాను చేయాలని కోరారు. యోగ సాధన వల్ల మానసికంగా భౌతికంగా దృఢత్వం కల్గి ఉంటారు. ప్రతీ ఒక్కరూ దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పట్టణ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



# యోగాతో ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా ఏపీ

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు**

హిందూపురం, (చైతన్యరథం): హిందూపురంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు.

యోగాతో ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో యోగాంధ్ర కార్యక్రమం దేశ వ్యాప్తంగా చేపట్టారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో యోగా ద్వారా సుమారు 2 కోట్లపైగా యోగ ఆసనాలు చేసి రికార్డు సృష్టించారన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, యోగాతో ఆంధ్రప్రదేశ్ చరిత్ర తిరగ రాయడం ఖాయం అన్నారు. ప్రతి ఒక్కరికీ ఒత్తిడిని తగ్గించే శక్తి యోగా వల్లనే కొనియాడారు. యోగాతో మనిషికి ప్రశాంతత లభిస్తుందని అన్నారు. యోగ ఆరోగ్యానికి ఎంతో మంచిది అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం ఒక అరగంట యోగాసనాలతో ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవాలని ఆయన కోరారు. యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా ఎస్పీ రత్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ డిఆర్డిఏ పిడి నరసయ్య మున్సిపల్ కమిషనర్ తో పాటు ప్రభుత్వ అధికారులు పురపాలక ప్రజలు విద్యార్థులు మేధావులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం యోగా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏంజిఏం మైదానంలో మొక్కలు నాటారు. యోగ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాస్టర్లకు జిల్లా కలెక్టర్ చేతన్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాజీ మంత్రి దాచేపల్లి రఘునాథ్ రెడ్డి జిల్లా ఎస్పీ రత్న మున్సిపల్ చైర్మన్ రమేష్ చేతుల మీదుగా వారికి మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.



## ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. ప్రపంచ యోగా దినోత్సవం

(చైతన్యరథం): శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలోని నాయుడు బజార్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సామూహిక యోగ లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామి రెడ్డి, అధికారులు ప్రజలు యోగాసనాలు వేశారు.







# ప్రపంచమంతా చూసేలా చేశారు

**అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం, (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచం మొత్తం విశాఖపట్నం వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారని అనంతపురం



అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తోటి ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి యోగా చేశారు. ట్రైనర్స్ చెప్పినట్టుగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకున్న ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి తెలియజెప్పారన్నారు. యోగా డేను 130 దేశాల్లో జరుపుకోవడం మామూలు విషయం కాదన్నారు. యోగాతో గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రధాని మోదీ ఆయన్ని ప్రసంశించడం మంత్రి లోకేష్ పనితీరుకు నిదర్శనమన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని అందుకే ప్రధాని మోదీ గత పదేళ్లుగా యోగాను ప్రోత్సహిస్తున్నారన్నారు.

# సింధూ ఒప్పందం పునరుద్ధరించే ప్రసక్తే లేదు

*- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటన*



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది దేశం అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని స్పష్టం చేశారు.

ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా ఈ ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం. కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం. ఈ ఒప్పందం. పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే విషయాన్ని పొందుపరిచారు. కానీ, ఒకసారి ఏదైనా దేశం దీన్ని ఉల్లంఘిస్తే రెండో దేశం ఒప్పందానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఈ ఒప్పందాన్ని ఏకపక్షంగా తాము రద్దు చేయలేదని, పాకిస్థాన్ పదేపదే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుండటంతో చట్టపరంగా ఒప్పందాన్ని సస్పెండ్ చేశామని చెప్పారు. భారత్‌కు హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగిస్తాం. కాలువ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం. ఇన్నాళ్లూ పాక్ అన్యాయంగా నీటిని అందుకుంది. ఇకపై ఆ దేశం గొంతు ఎండాల్సిందే అని అమిత్ షా దుయ్యబట్టారు.

1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. అయితే, గత ఏప్రిల్‌లో జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో దీని అమలును భారత్ నిలిపివేసింది. ఇది పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్ నిలువునా ఎండిపోయే ప్రమాదం ఉంది. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపైనే ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. దీన్ని బట్టి భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు.

మహిళా రిజర్వేషన్లతోనే 2029 ఎన్నికలు..

ఈ సందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై అమిత్ షా స్పందించారు. ఏ ప్రాంతంలోనూ అసంతృప్తికి తలెత్తకుండా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్నారు. అన్ని అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకునే ఆ ప్రక్రియ చేపట్టబోతున్నాం. 2026లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందునే డీఎంకే.. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోందని హెూంమంత్రి అన్నారు. ఇక, 2029లో జరిగే లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహిస్తామని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిపిందే

కాంగ్రెస్‌కు ఆ హక్కు లేదు

ఆపరేషన్ సిందూర్‌తో సహా భారతదేశం తీసుకున్న మిలటరీ చర్యలపై కాంగ్రెస్ చేసిన విమర్శలను అమిత్‌షా తిప్పికొట్టారు. ఉగ్రవాదంపై కాంగ్రెస్ సహా ఏ రాజకీయ పార్టీకీ తమను విమర్శించే హక్కులేదని అమిత్‌షా స్పష్టం చేశారు.

# ముగ్గురు సీనియర్ అధికారులను తొలగించండి

**- ఎయిర్ ఇండియాకు డీజీసీఏ ఆదేశం**




న్యూఢిల్లీ: గుజరాత్లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ఇటీవల కుప్పకూలి మంటల్లో దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 275 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సిబ్బంది షెడ్యూల్, రోస్టరింగ్‌లో పదే పదే ఉల్లంఘనలకు పాల్పడినందుకు ఎయిరిండియాలో పనిచేస్తున్న ముగ్గురు సీనియర్ అధికారులను తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఈ నెల 20న జారీ చేసిన ఉత్తర్వుల్లో సంబంధిత అధికారులపై తక్షణమే అంతర్గత క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించాలని టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థను డీజీసీఏ కోరింది. ఈ ముగ్గురు అధికారులలో ఎయిర్‌లైన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఉన్నట్లు సమాచారం. నిబంధనలు సరిగా పాటించకపోవడం వల్లే వారిపై చర్యలకు డీజీసీఏ ఉపక్రమించింది. లైసెన్సింగ్, సర్వీసింగ్ లోపాలు ఉన్నా ఎయిరిండియా విమాన సిబ్బందిని షెడ్యూల్ చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎలాంటి జాప్యం చేయకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డీజీసీఏ పేర్కొంది. వెంటనే వారిపై అంతర్గత క్రమశిక్షణ చర్యలు ప్రారంభించాలని ఆదేశించింది. ముగ్గురు అధికారులపై తీసుకున్న చర్యలను 10 రోజులలోపు డీజీసీఏకి నివేదించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. అంతేకాకుండా వీరి స్థానంలో కొత్త అధికారులను నియమించాలని ఆదేశించింది. తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు కొత్త వారినే కొనసాగించాలని తెలిపింది.

ఉలాఉంటే బెంగళూరు నుంచి లండన్‌కు బయలుదేరిన రెండు విమానాల సమయ పరిమితిని దాటి 10 గంటలు ఆలస్యంగా చేరుకొన్నాయి. దీనిపై ఎయిరిండియాకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వీటికి సమాధానం చెప్పాలని ఏడు రోజుల గడువు విధించింది.

## ఉగ్రదాడులకు పాల్పడితే పాక్ మూల్యం చెల్లించుకుంటుంది

*- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక*



ఉదంపూర్: పాకిస్థాన్‌లోని ఉగ్రమూకలకు వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. భవిష్యత్తులో దేశంలో ఏ ఉగ్రదాడి జరిగినా పాకిస్థాన్ అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జమ్మూకశ్మీర్లోని ఉదంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. పాక్ ఇలాగే ఉగ్రవాదానికి మద్దతిస్తూ ఉంటే అందుకు ఆ దేశం అత్యంత దారుణమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. 2016లోని సర్జికల్ స్ట్రయిక్స్, 2019లోని వైమానిక దాడులకు కొనసాగింపే ఆపరేషన్ సిందూర్ అని ఆయన పేర్కొన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి వాటిని ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. భారత్ దాడులకు వణికిపోయిన పాక్ చివరకు కాళ్లబేరానికి వచ్చింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయాలనే లక్ష్యం నెరవేరడంతో కాల్పుల విరమణకు భారత్ సైతం అంగీకరించింది.

## ఎన్నికల వేళ.. పింఛన్ మూడింతలు పెంపు

*- బీహార్ సీఎం నితీష్‌కుమార్ ప్రకటన*



పాట్నా: బీహార్‌లో మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు రానున్న వేళ.. ఆయా పార్టీలు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే అధికార ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఓ జనాకర్షక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పింఛను సొమ్మును పెంచారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.400 పింఛను మొత్తాన్ని దాదాపు మూడింతలు చేసి.. రూ.1,100లకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

జులై 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. దీనివల్ల కోటి మందికి పైగా లబ్ధిదారులకు పింఛన్లు అందనున్నాయి. సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులైన మహిళలందరికీ ఇకపై రూ.400 పింఛను బదులు రూ.1,100 మా ప్రభుత్వం అందించనుంది. ఈ విషయం మీకు తెలియజేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. జులై 1 నుంచి లబ్ధిదారులకు ఈ మొత్తం పింఛన్ పంపిణీ చేయనున్నాం. అదే నెల 10 తేదీ లోగా అందరికీ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. వృద్ధులు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. ఆ దిశగా కృషి చేస్తున్నామని 'ఎక్స్' వేదికగా నితీష్ కుమాన్ తెలియజేశారు. ఇదిలాఉండగా.. ఈ ఏడాది చివర్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎన్డీఏ, ఆర్జేడీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే నీతీష్ కుమార్ తన ఎన్నికల వ్యూహాన్ని అమల్లోకి తెచ్చి పెన్షన్లు పెంచుతున్నట్లు ప్రకటించారు.

## పోలింగ్ సీసీ కెమెరా ఫుటేజ్‌లు బయటపెట్టలేం

**- అది చట్ట విరుద్ధం: ఈసీ స్పష్టీకరణ**




న్యూఢిల్లీ: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సీసీ టీవీ ఫుటేజీలు బహిర్గతం చేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) తోసిపుచ్చింది. అలా చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ చర్య ఓటర్ల గోపత్యకు భంగం కలిగించడమే అవుతుందని వ్యాఖ్యానించింది.

గతేడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. పోలింగ్ సమయంలో అక్రమాలు జరిగాయని.. కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ నేపథ్యంలోనే పోలింగుకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశాయి. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్రతో సహా అన్ని రాష్ట్రాల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏకీకృత, డిజిటల్ ఓటరు జాబితాలను విడుదల చేయాలి. అంతేకాకుండా, మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీని కూడా ఈసీ బహిర్గతం చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలోనే ఈసీ స్పందించింది. "ఒక సమూహం లేదా ఓటర్‌ను సులభంగా గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీ ఉపయోగపడుతుంది. దీన్ని బహిర్గతం చేయడం ద్వారా ఓటు వేసిన వారు, వేయని వారు సామాజిక వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడికి గురవుతారు. ఓటర్లను బెదిరించే అవకాశం లేకపోలేదు. పోలింగ్ సమయంలోని వీడియో ఫుటేజ్‌ను బయట పెట్టడం ప్రజాప్రతినిధుల చట్టం ఉల్లంఘన కిందికి వస్తుందని, పైగా ఓటు వేయడం, ఓటు వేయకపోవడం వ్యక్తిగత హక్కు అని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చిందని ఈసీ పేర్కొంది. కాబట్టి, ఈ ఫుటేజీని బహిర్గతం చేయడం నిబంధనలకు వ్యతిరేకం. అలా చేస్తే చట్టపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ వీడియోలు అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే. ఎన్నికల కేసులో ఏదైనా కోర్టు కోరితే మాత్రమే ఆ న్యాయస్థానానికి ఈ వివరాలు అందిస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఇలా ఉండగా, ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే సదరు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ టీవీ కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల సూచించింది. దీనికి సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న ఎన్నికల సంఘం లేఖలు పంపింది. ఈ నేపథ్యమే ప్రస్తుత చర్చకు దారితీసింది.

# మా మైత్రి మరింత ముందుకు..

*- భారత్‌తో దీర్ఘకాలిక ఆర్థిక సంబంధాలపై పుతిన్ వ్యాఖ్యలు*



భారత్‌తో తాము దీర్ఘకాలికంగా కొనసాగిస్తున్న ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు కృషి చేస్తున్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యానించారు. ఇండియా- రష్యా బిజినెస్ ఫోరంలో ఆయన మాట్లాడుతూ.. 2030 వరకు దీర్ఘకాలిక సహకారం కోసం మాస్కో కార్యాచరణ ప్రణాళిక త్వరలో ఖరారు చేస్తామన్నారు. చమురు, గ్యాస్ ఎగుమతులు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు పేర్కొన్నారు. దీనిని ముందుకు తీసుకువెళ్లడానికి తమ భాగస్వాములకు వాణిజ్య అడ్డంకులను తొలగిస్తూ కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి సహకారాన్ని మరింత పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. భారత్‌తో సహా పలు ముఖ్య భాగస్వాములతో దీర్ఘకాలిక సహకార ప్రణాళికలను సిద్ధం చేయడానికి రష్యా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భారత్- రష్యా బిజినెస్ ఫోరంలో భారత్ తరపున కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొన్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అనే సెషన్‌లో మంత్రి మాట్లాడుతూ.. భారత్‌లో కృత్రిమ మేధ పురోగతిని, సమ్మిళిత సాంకేతిక వృద్ధిలో దాని పాత్రను వివరించారు. భారత్- రష్యాల మధ్య లోతైన ఆర్థిక సంబంధాలు, సహకారం కోసం మరిన్ని కొత్త మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రష్యన్ ఫెడరల్ మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నాయకులు, పెట్టుబడిదారులతో అశ్విని వైష్ణవ్ సమావేశమయ్యారు. రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రైల్వే ఆధునికీకరణ, సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు వంటి కీలక రంగాలలో భారతదేశం- రష్యా సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై వారి మధ్య చర్చలు జరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాంకేతికత ఆధారిత, మౌలిక సదుపాయాల రంగాలలో రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంపొందించడానికి భారత్ నిబద్ధతతో ఉందని మాస్కోలోని భారత రాయబార కార్యాలయం పత్రికా ప్రకటనలో తెలిపింది.

# అణ్వాయుధాలు ఇరాన్ లక్ష్యం కాదు

**- అందుకు తగిన ఆధారాలు లేవు: పుతిన్**



ఇరాన్ పెద్ద మొత్తంలో అణ్వాయుధాలను తయారు చేస్తోందని.. దానివల్ల తమ అస్తిత్వానికి ముప్పు పొంచి ఉండడంతో అక్కడి అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నట్టు ఇజ్రాయెల్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ.. అణ్వాయుధ తయారీకి ఇరాన్ సన్నాహాలు చేస్తోందని చెప్పేందుకు ఎటువంటి ఆధారాలు లేవన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికే ఇజ్రాయెల్‌కు పలు మార్లు స్పష్టం చేశామని పుతిన్ ఓ ఇంటర్వ్యూలో తెలిపినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి. శాంతియుత అణు కార్యక్రమాన్ని అభివృద్ధి చేసుకునే హక్కు ఇరాన్‌కు ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి రష్యా ఎప్పటికీ సిద్ధంగా ఉంటుంద న్నారు. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ఎలా ఆపాలనే విషయంపై తాము ఇరుదేశాల నేతలతో చర్చలు జరుపుతున్నట్టు తెలిపారు.

కాగా ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తామంటూ కొన్ని దశాబ్దాలుగా టెహ్రాన్ బహిరంగంగానే సవాల్ చేస్తోంది. ఈ నేపథ్యంలో అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకునేందుకు ఆ దేశం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు టెల్ అవీవ్‌కు నిఘా వర్గాల సమాచారం అందడంతో వాటిని ధ్వంసం చేయాలనే లక్ష్యంతో నెతన్యాహు ఇరాన్‌పై దాడులకు ఆదేశాలిచ్చారు. ఇటీవలి కాలంలో ఇరాన్ అధిక మొత్తంలో యురేనియంను శుద్ధి చేసిందని.. దాంతో తొమ్మిది అణు బాంబులు తయారు చేయొచ్చని ఆయన వెల్లడించారు. ఇప్పుడా దేశాన్ని ఆపకపోతే.. అతి తక్కువ సమయంలోనే అణ్వాయుధాలను తయారు చేస్తోందని.. అది ఇజ్రాయెల్కు పెను ప్రమాదంగా పరిణమిస్తుందని తెలిపారు. నాజీల దురాగతాల నుంచి తాము పాఠాలు నేర్చుకున్నాం కాబట్టి... మరోసారి బాధితులుగా మిగలాలనుకోవ ట్లేదని అందుకే 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో టెహ్రాన్‌పై దాడులు కొనసాగిస్తున్నామని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఆరోపించారు. దీనిని నివారించడానికి తమ దేశంతో అణు ఒప్పందం చేసుకోవాలని సూచించారు. అలా కాని పక్షంలో పరిస్థితులు మరింత తీవ్రంగా ఉంటాయని పలుమార్లు ఇరాన్‌ను హెచ్చరించారు. ఈ యుద్ధంలో అమెరికా చేరికపై స్పష్టతనివ్వనప్పటికీ.. టెహ్రాన్ ఇప్పటికే హద్దులు దాటిందని, దీనిపై స్పందించడం ఆలస్యమైందన్నారు.

# ఇరాన్‌కు మరో దెబ్బ

*- 'ఖుద్స్ ఫోర్స్' కమాండర్ హతం*



ఇరాన్‌లోని ముఖ్య ప్రదేశాలు, కీలక నేతలే లక్ష్యంగా ఇజ్రాయెల్ బాంబు దాడులతో టెహ్రాన్‌పై విరుచుకుపడుతోంది. టెల్‌అవీవ్ దాడుల్లో ఇప్పటికే ఎందరో కీలక నేతలను కోల్పోయిన టెహ్రాన్‌కు మరో దెబ్బ తగిలింది. తాజాగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధాల సరఫరా విభాగం కమాండర్ బెహ్నమ్ షాహ్ రియారీ హతమయినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఇరాన్ నుంచి హమాస్, హెజ్‌బొల్లా, హౌతీ తదితర సంస్థలకు ఆయుధాల సరఫరాలో షాహ్ రియారీ ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిపింది.

**ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్.. డ్రోన్ యూనిట్ కమాండర్ హతం**

శుక్రవారం ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు చేసిన దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ వైమానిక దళం.. డ్రోన్ యూనిట్ కమాండర్ సయీద్ ఇజాది సహా పలువురు నేతలు మరణించినట్టు ఇజ్రాయెల్ రక్షణ దళాలు శనివారం ధ్రువీకరించాయి. 2023లో అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై టెహ్రాన్ చేసిన దాడులకు ప్రణాళికలు రచించింది అతడే అని తెలిపాయి. ఇరాన్, హమాస్ మధ్య ఇజాది కీలక సమన్వయ కర్తగానూ వ్యవహరించాడని పేర్కొన్నాయి.

'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో ఇప్పటి వరకు ఇరాన్‌కు చెందిన సాయుధ దళాల జనరల్ స్టాఫ్ నిఘా డిప్యూటీ జనరల్ ఘోలా మ్రేజా మెహ్రాబీ, ఆపరేషన్ డిప్యూటీ జనరల్ మెహదీ రబ్బానీ, ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) చీఫ్ మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, సైనిక దళాల పర్యవేక్షకుడు జనరల్ మహమ్మద్ బాఘేరి, దేశ క్షిపణి కార్యక్రమ అధిపతి జనరల్ అమీర్ అలీ హాజీజదేవంటి కీలక నేతలు మృతిచెందారు. అంతేకాకుండా అణు కార్యక్రమంలో పనిచేస్తున్న పలువురు శాస్త్రవేత్తలు సైతం ప్రాణాలు కోల్పోయారు.

# ఇజ్రాయెల్, అమెరికా జట్టుకడితే..

*అందరికీ ప్రమాదమే: ఆరాఘ్చీ వ్యాఖ్య*



ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులు కొనసాగుతుండడంతో రోజు రోజుకూ యుద్ధం తీవ్రమవుతోంది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధమవుతున్న ట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. యుద్ధం విషయంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాలా వద్దా? అనే అంశంపై రెండువారాల్లోగా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్ హౌస్ స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ ఆరాఘ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధంలో ఇజ్రాయెల్ అమెరికా జట్టుకడితే కేవలం ఇరాన్‌కే కాకుండా ప్రతి ఒక్కరికీ ప్రమాదం పొంచిఉన్నట్లేనని అన్నారు. ఈ యుద్ధం విషయంలో అమెరికా సైనిక ప్రమేయం గురించి ఆ దేశాధ్యక్షుడు యోచిస్తుండడం చాలా దురదృష్టకరమని అబ్బాస్ అరాఘ్చీ పేర్కొన్నారు. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని ఆపడానికి తీసుకోవాల్సిన దౌత్యపరమైన నిర్ణయాలపై చర్చలు జరిపేందుకు యూరోపియన్ విదేశాంగ మంత్రులతో అరాఘ్చీ చర్చలు జరిపారు. అనంతరం అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అమెరికా ఓవైపు తమపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు రహస్యంగా మద్దతునిస్తూ.. మరోవైపు అణు ఒప్పంద చర్చలకు ఆహ్వానించడం సరైన చర్య కాదన్నారు. అగ్రరాజ్యంతో అణు చర్చలు జరపడానికి ఇప్పట్లో తాము సిద్ధంగా లేమని పునరుద్ఘాటించారు.

ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయడాన్ని ఆపడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ టెహ్రాన్‌లోని అణుస్థావరాలే లక్ష్యంగా వరుస దాడులకు పాల్పడుతోంది. తమకు ముప్పు పొంచి ఉండడం వల్లే ఈ చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొంది. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ నుంచి కీలక ప్రకటన వెలువడింది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో రెండు వారాల్లోగా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ ప్రకటించింది. దీంతో అమెరికా ఈ యుద్ధంలో పాల్గొంటే పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుందని ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి.





# ఇరాన్‌లో భూకంపం

**అణు పరీక్షలే కారణమంటూ కథనాలు**

ఇజ్రాయెల్ దాడులతో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న ఇరాన్‌లో భూకంపం సంభవించింది. సెమ్నాన్ ప్రాంతంలో 5.2 తీవ్రతతో ఇది చోటుచేసుకోగా.. 10కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. అయితే, టెల్ అవీవ్‌తో ఉద్రిక్తతలవేళ టెహ్రాన్ రహస్యంగా అణు పరీక్షలు నిర్వహించి ఉండవచ్చని, భూకంపానికి ఇది కారణం కావచ్చనే అనుమానాలు మొదలయ్యాయి. అంతరిక్ష, క్షిపణి కాంప్లెక్స్ ఉన్న నగరానికి సమీపంలోనే భూకంపం సంభవించడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది ఇరాన్‌లోని సెమ్నాన్ ప్రావిన్సులోనే అంతరిక్ష కేంద్రం, మిస్సైల్ కాంప్లెక్సు ఉన్నాయి. అక్కడి రక్షణశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. వీటికి సమీపంలోనే తాజాగా భూకంపం చోటుచేసుకుంది. బలమైన ప్రకంపనలు ఉత్తర ఇరాన్‌లో అనేక ప్రాంతాలను తాకినట్లు సమాచారం. అయితే, దీని కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, నష్ట తీవ్రత తక్కువగానే ఉందని ఇరాన్ న్యూస్ ఏజెన్సీ ఏఆర్‌ఎన్‌ఏ వెల్లడించింది. ప్రపంచంలో భూకంప ముప్పు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇరాన్ కూడా ఒకటి. అరేబియన్, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే ఆల్పైన్-హిమాలయన్ సెస్మిక్ బెల్టు వెంబడి ఉండటమే ఇందుకు కారణం. ఏడాదికి దాదాపు 2వేలకు పైగా భూకంపాలు నమోదవుతుంటాయి. వీటిలో 5కంటే ఎక్కువ తీవ్రతతో వచ్చేవి 15నుంచి 16 వరకు ఉంటాయని గణాంకాలు చెబుతున్నాయి. మొత్తంగా 2006-15 మధ్యకాలంలో ఇక్కడ 96వేల భూకంపాలు సంభవించినట్లు అంచనా.

ప్రపంచంలో భూకంప ముప్పు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇరాన్ కూడా ఒకటి. అరేబియన్, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే ఆల్పైన్-హిమాలయన్ సెస్మిక్ బెల్టు వెంబడి ఉండటమే ఇందుకు కారణం. ఏడాదికి దాదాపు 2వేలకు పైగా భూకంపాలు నమోదవుతుంటాయి. వీటిలో 5 కంటే ఎక్కువ తీవ్రతతో వచ్చేవి 15 నుంచి 16 వరకు ఉంటాయని గణాంకాలు చెబుతున్నాయి. మొత్తంగా 2006-15 మధ్యకాలంలో ఇక్కడ 96వేల భూకంపాలు సంభవించినట్లు అంచనా. అణ్వాయుధ కార్యక్రమాలు చేపట్టే సమయంలో భూగర్భ పేలుళ్లు తీవ్ర ప్రకంపనలకు కారణమవుతుంటాయి. పేలుడు సంభవించే ప్రాంతంలో టెక్టోనిక్ ప్లేట్లపై ఒత్తిడి పెరగడం ఇందుకు కారణంగా నిపుణులు చెబుతుంటారు. అయితే, పేలుడువల్ల ఇవి సంభవించాయా? లేక సాధారణ ప్రకంపనలా అనే విషయాన్ని తరంగాలను అధ్యయనం చేయడం ద్వారా స్పష్టంగా తెలుసుకోవచ్చు. తాజాగా వచ్చిన అణు పరీక్షల వాదనను భూకంప శాస్త్రవేత్తలు తోసిపుచ్చారు. పది కిలోమీటర్ల లోతులో అణుపరీక్షలు నిర్వహించరని, భౌగోళికంగా అది అసాధ్యమని కొందరు నిపుణులు చెప్పినట్లు ఇరాన్ మీడియా కథనాలు పేర్కొన్నాయి.



ఇన్‌స్టా వేదికగా సందేశాత్మక పోస్ట్ పంచుకున్నారు నటి సమంత. ఇతరుల మాటలతో మానసిక ప్రశాంతత దెబ్బ తీసుకోవద్దంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చారు. "ఇతరుల మాటలను పట్టించుకోకుండా నిబ్బరంగా ఉండేందుకు ప్రయత్నించండి. ఏదైనా జరగనీ అన్నట్లు ఉంటే ప్రశాంతత రాదు.. దాని కోసం నిరంతర సాధన అవసరం. ప్రశాంతతను

# ఇతరుల మాటలు పట్టించుకోవద్దు

ఆస్వాదించాలిగానీ.. దానితో పోరాడొద్దు. జరగాల్సిన దాన్ని జరగనివ్వాలి. 'నేను చేయాల్సింది' అనే భావనను నేను తప్పకుండా చేయాల్సిందే అనే విధంగా మార్చుకోవాలి. మనసు వేగంతో కాదు.. నిశ్చలత్వంతో ప్రశాంతంగా మారుతుంది. మనం పెట్టుకునే సరిహద్దులు ఆత్మగౌరవంలో భాగమే. అంతేగానీ.. ఒత్తిళ్లు గౌరవానికి అవరోధం కాకూడదు. మీ శక్తిని తీసుకోవడానికి ఎవరూ అర్హులు కాదు" అని ఆమె రాసుకొచ్చారు. అయితే ఆమె ఉన్నట్టుండి ఈవిధంగా మానసిక ప్రశాంతత గురించి పోస్ట్ ఎందుకు పెట్టారో తెలియరాలేదు.

వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతో సమంత కొన్నిరోజుల నుంచి వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె రిలేషన్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. వృత్తిపరమైన పనులరీత్యా ఇటీవల ఆమె దుబాయ్‌కి వెళ్లారు. వెకేషన్ ఫొటోలను సోషల్మీడియాలో షేర్ చేయగా.. ఆమెతో రాజ్ నిడిమోరు కూడా ఉన్నారనే కామెంట్స్ వచ్చాయి. మరోవైపు, రాజ్ సతీమణి శ్యామాలి కూడా వరుస సందేశాత్మక పోస్టులు షేర్ చేస్తున్నారు. కర్మ సిద్ధాంతం, నమ్మకం గురించి సందేశాలు పంచుకున్నారు. "నమ్మకం అనేది అన్నిటికంటే విలువైనది. ఒకసారి దాన్ని కోల్పోతే ఎన్ని ఆస్తులు పెట్టినా తిరిగి పొందలేరు" అనే సందేశాన్ని ఇటీవల ఇన్‌స్టాలో పోస్టు చేశారు.




## ఈ కథకు అదే కరెక్ట్


ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల రూపొందించిన చిత్రం 'కుబేర'. రష్మిక కథానాయిక. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా సినిమా సక్సెస్ ప్రెస్‌మీట్ హైదరాబాద్‌లో జరిగింది. సినిమాకు వస్తోన్న పాజిటివ్ రిపోర్టుపట్ల టీమ్ ఆనందం వ్యక్తంచేసింది. ఇందులో భాగంగా ఈ సినిమా రన్‌టైంపై వస్తోన్న కామెంట్సును ఉద్దేశించి దర్శకుడు ఈ సినిమాకు అంత నిడివి అవసరమేనని స్పష్టం చేశారు."ఇది నాకొక ఎమోషనల్ ట్రైమ్. మేము ఈ కథ అనుకున్నప్పటినుంచి వాస్తవికతకు దగ్గరగా తీయాలనుకున్నాం. అనుకున్న దానికంటే బడ్జెట్ మించిపోయినప్పుడల్లా కథలో ఏదైనా కోతలు విధించాలనుకునేవాడిని. ఆ సమయంలో నా టీమ్ నాకెంతో సపోర్ట్ నిలిచింది.

ఈ సినిమాను ఇలాగే రూపొందించాలని ధైర్యాన్నిచ్చింది. ఇప్పటివరకూ నేను చేసిన చిత్రాల్లో ఇది అద్భుతమైన చిత్రం. నిడివి విషయంలో కొంతమంది కామెంట్స్ చేస్తున్నారు. అవసరమైనప్పుడు సినిమాకు కత్తెర వేయాలనేది దర్శకుడు లేదా టీముకు తెలియని విషయం కాదు. కానీ, ఆయా సన్నివేశాలు ఉండాలి, చెప్పాలనుకున్నప్పుడు దానిని ఆవిధంగా రూపొందించడమే ధర్మం. ఈ సినిమాకు ఇది అవసరం. ఇందులో ఎన్నో కోణాలున్నాయి. సినిమా విషయంలో గర్వం, సంతోషంగా ఉన్నా. ఇదొక కంప్లీట్ ఫిల్మ్. ప్రేక్షకులు సినిమా చూస్తున్నప్పుడు సాగదీతగా ఉందని అనుకోరనుకుంటున్నా" అని శేఖర్ కమ్ముల చెప్పారు.

## ఆ సినిమాల కోవలో కుబేర

లేటెస్ట్‌గా టాలీవుడ్ సినిమానుంచి వచ్చిన సాలిడ్ హిట్ చిత్రం "కుబేర". చాలాకాలం నుంచి థియేటర్స్‌కి జనం రావట్లేదనే మాటని కుబేర బద్దలుకొట్టి మళ్లీ థియేటర్స్‌కి జనాన్ని పరిగెత్తిస్తుంది. ఇలా ఎట్టకేలకి మళ్లీ థియేటర్స్ కళకళ లాడుతుండగా ఈ సాలిడ్ థ్రిల్లర్ వరల్డ్ వైడ్‌గా మంచి ఓపెనింగ్స్ ని అందుకుం టుంది. అయితే ఇదే చిత్రం ఈ మధ్య కాలంలో మన టాలీవుడ్ నుంచి సహా పాన్ ఇండియా లెవెల్లో వచ్చిన పలు భారీ చిత్రాల తరహాలోనే ఒక అంశంలో అమితంగా ఇంప్రెస్ చేసిందిఅని చెప్పాలి. బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్స్ అయ్యిన చిత్రాలు ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప-2 అలాగే అనిమల్‌లాంటి భారీ చిత్రాలకి 3గంటలకి పైగా నిడివి ఉంది. అయినప్పటికీ థియే టర్స్‌లో జనాన్ని కూర్చోపెట్టవచ్చు. సరైన సినిమా తీస్తే అది చూసే ఆడియెన్‌కి ఎలాంటి ఇబ్బంది కాదని ఒకదాని తర్వాత ఒకటి నిరూపించాయి. మరి వీటితో పాటుగా ఏకంగా 3 గంటల 15 నిమిషాల నిడివితో వచ్చిన కుబేర సినిమా కూడా నిలిచింది అని చెప్పవచ్చు.దర్శకుడు శేఖర్ కమ్ముల, ధనుష్, నాగార్జునలతో కలిసి చేసిన మ్యాజిక్ థియే టర్స్‌లో సాలిడ్‌గా వర్కౌట్ అయ్యింది. సో రన్ టైం పరంగా ఎక్కువ ఉన్నా కూడా ఆడియెన్స్‌ని కూర్చోబెట్టగలవు అనే సినిమాల జాబితాలో ఇప్పుడు కుబేర కూడా నిలిచింది.

## కింగ్డమ్ రిలీజ్‌పై క్లారిటీ ఎప్పుడో?



సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా టాలెంటెడ్ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న భారీ చిత్రమే "కింగ్డమ్". ఇప్పుటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సాలిడ్ హైప్‌ని సెట్ చేసుకున్న చిత్రం రిలీజ్ కొంచెం సస్పెన్స్‌గానే మారింది. ఇక ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ దీనిపై క్లారిటీ కోరుకుంటున్నారు. అయితే జూలై 4కి లాక్ అయ్యిన సినిమా ప్రస్తుతం ఎలాంటి చప్పుడు చేయడం లేదు. సో వాయిదా అనేది కన్ఫర్మ్ అయ్యింది. కానీ ఇంకోపక్క జూలై 24 లేదా 25న హరిహర వీరమల్లుతో క్లాష్ ఉంటుంది అనేది బయటకి వచ్చింది. ఇందులో పవన్ సినిమా డేట్ జూలై 24కి ఫిక్స్ అయ్యింది. ఇక కింగ్డమ్ నుంచి రిలీజ్ క్లారిటీ రావడమనేది ఒక్కటి బాకీ ఉందని చెప్పాలి. మరి మేకర్స్ ఎప్పుడు దీనిపై క్లారిటీ ఇస్తారో చూడాల్సిందే.

## జూలై 24న వీరమల్లు!

'హరిహర వీరమల్లు' పార్ట్ 1 కొత్త విడుదల తేదీ ఖరారైంది. జులై 24న రిలీజ్ చేయనున్నట్టు చిత్ర బృందం శనివారం ప్రకటించింది. సినిమా విడుదల పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈనెల 12న బాక్సాఫీసు ముందుకు రావాల్సి ఉండగా మరోసారి పోస్టుపోన్ అయింది. పవన్‌కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం తదితర కారణాలతో ఈ మూవీ షూటింగ్ వాయిదా ఆలస్యమవుతూ వచ్చింది.క్రిష్ కొంతభాగం తెరకెక్కించినతర్వాత నిర్మాత ఎ.ఎం.రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నా రు. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. బిజీ షెడ్యూల్ కారణం గా పవన్ రాత్రి 10గంటలకు డబ్బింగ్ మొదలుపెట్టి ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేయడం విశేషం. కొన్నాళ్ల పాటు సినిమా సెట్స్‌పైనే ఉండటంతో నిర్మాతపై ఆర్థి కంగా అదనపు భారం పడిం దని భావించిన పవన్..తాను అడ్వాన్స్ తీసుకున్న పారితో షికం మొత్తాన్ని తిరిగి ఇచ్చే శారు. 'అసుర హననం'పాట లోని ఫైట్స్ అన్నీ పవన్ కల్యాణే డిజైన్ చేశారని జ్యోతికృష్ణ ఓ సందర్భంలో తెలిపారు. ఈ సినిమా కోసం పవన్ మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేశారు. ఈ పీరియాడికల్ యాక్షన్ మూవీలో నిధి అగర్వాల్ హీరోయిన్. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1-స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరిట రానుంది.



## ఓజీకి లైన్ క్లియర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ దర్శకుడు సుజీత్‌తో చేస్తున్న యాక్షన్ డ్రామా "ఓజి". ఈ చిత్రం పవన్ కెరీర్లోనే పీక్ హైప్‌లో ఉంది. గత ఏడాదిలోనే విడుదల కావాల్సిన వున్నా.. అనేక కారణాలతో సినిమా లేటైంది. ఏడాది తరువాతైనా సినిమా వస్తుందను కుంటే.. తాజాగా హరిహర వీరమల్లు బ్రేక్ వేసేలా ఉందన్న టాక్ నడిచింది. దీంతో ఓజీని ఇప్పట్లో ఎక్స్‌పెక్ట్ చేయకూడదన్న టాక్ సైతం వినిపిం చింది. ఓజి డేట్‌లో వీరమల్లు వస్తుంది కనుక, ఓజి మరో డేట్‌కి వెళ్లడం ఖాయమనుకున్నారు. కానీ ఫైనల్‌గా హరిహర వీరమల్లు జూలై డేట్‌ని అనౌన్స్ చేసుకోవడంతో.. ఓజికి లైన్ క్లియర్ అయ్యినట్టేనని అంటున్నారు. మరి బాక్సాఫీస్ దగ్గర ఈ రెండు సినిమాలు ఏ రేంజ్‌లో చెలరేగిపోతాయో చూడాలి.

